ప్రజాశక్తి

గురువారం 8 మే 2025 పేజీలు 12

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

బాలికల భవితకు భరోసా కరువు

- 'బాలికా సంరక్షణ' ఊసెత్తని సర్కారు
- గతంలో అమలైన పథకం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

బాలికా సంరక్షణ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం మంగళం పాడింది. ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పించడానికి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాలికా సంరక్షణ పథకాన్ని ప్రవేశ పెట్టింది. శిశు సంక్షేమ శాఖ ద్వారా అనేక మంది నిరుపేద ఆడపిల్లలను అర్హులుగా గుర్తించి వారందరికీ ఎల్ఐసి బాండ్లను అందించింది. మెచ్యూరిటీ గడువు తీరాక ఆడపిల్లలకు ఆర్థిక భరోసాతో కూడిన ఆ బాండ్లను తల్లిదండ్రులకు స్త్రీ, శిశు సంక్షేమ అధికారులు అందించారు. కానీ గత కొన్నేళ్లుగా ఈ పథకం

అమలుకు నోచుకోవడం లేదు. బాలికల భవితకు భరోసా కరువయ్యింది. కూటమి సర్కారు స్పందించి బాలికల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పలువురు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన తల్లిదండ్రులు కోరుతున్నారు.

2005లో బాలికా సంరక్షణ పథకం

బాలిక భవితకు బాటలు వేయాలన్న ఆలోచనతో 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ బాలికా సంరక్షణ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం వచ్చిన ముఖ్య మంత్రులు ఆ పథకం పేరు మర్చినా సక్రమంగా అమలు చేయలేకపోయారు. గత ప్రభుత్వ హయాంలో 'మా ఇంటి మహాలక్ష్మి' పేరుతో 2లో..

యాత్రికులకు అదరహో అనిపించేలా

సత్యదేవుని బ్రహ్మోత్సవాల నిర్వహణ

ప్రజాశక్తితో ఇఒ వీర్ల సుబ్బారావు

ప్రజాశక్తి- అన్నవరం



యాత్రికులు అందరూ అదరహో అనేలా సత్యదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని ఇఒ వీర్ల సుబ్బారావు అన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఈ ఉత్సవ ఏర్పాట్లపై చైర్మన్ ఐవి.రోహిత్ సలహాలు, సూచనలతో అధికారులను సమన్వయం చేసుకుంటూ నెల రోజులు ముందు నుంచి దృష్టి సారించామన్నారు. తాను ఇఒగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇది తన ఆధ్వర్యంలో జరిగే తొలి వార్షిక కల్యాణం అన్నారు. చైర్మన్ ఐవి సలహాలు సూచనలు తీసుకుంటూ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, ఎక్కడ ఇటువంటి ఇబ్బందులు కలుగకుండా చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నానని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కల్యాణ వేదిక వద్ద భద్రతాపరంగా టెక్నాలజీని వినియోగిస్తామని చెప్పారు. గతంలో జరిగిన వార్షిక కల్యాణ ఉత్సవాల్లో చేసిన ఏర్పాట్లను అవగాహన చేసుకుని యాత్రికులకు అనుగుణంగా సదుపాయాలు కల్పించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ఉత్సవాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో తిరిగి క్షుణ్ణంగా పరిశీలన చేశానని, ఎక్కడికక్కడ అధికారులకు తగిన సూచనలు చేశానన్నారు. వేసవి నేపథ్యంలో తలెత్తే సమస్యలు, ప్రధానంగా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కల్యాణోత్సవాలకు వచ్చే భక్తులకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చైర్మన్‌ను, అధికారులను సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేశామని సుబ్బారావు స్పష్టం చేశారు.

సత్యదేవుడు పెళ్లి కొడుకాయనే...

అన్నవరం రత్నగిరిపై ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సత్యదేవుడు, సత్యఅనంతలక్ష్మి పెండ్లి కుమారుడు, పెళ్లికుమార్తె అలంకరణలో బుధవారం దర్శనమిచ్చారు. అణివేటి మండపంలో ప్రత్యేక వేదికపై పెండ్లిపెద్దలైన క్షేత్ర పాలకులు సీతారాముల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ఇఒ వీర్ల సుబ్బారావు, చైర్మన్ రాజా ఐవి.రోహిత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్తయిదువులకు పసుపు అందించారు. తిలకిం చేందుకు విచ్చేసిన భక్తులకు స్వామివారి ప్రసాదం, వడపప్పు వితరణ చేశారు.

ఎదుర్కోలు ఉత్సవంలో పాల్గొన్న ఇఒ, చైర్మన్, అధికారులు, అర్చకులు

అనంతరం రత్నగిరిపై గల కళా మందిరంలో ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించారు. ముందుగా పెండ్లిపెద్దలైన సీతారాములను, వధూవరులైన స్వామి,అమ్మవార్లను వేర్వేరు ఆసనాలపై ఆశీనులను గావించి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేశారు.చైర్మన్, ఇఒ, ఇతర అధికారులు, పండితులు స్వామి, అమ్మవార్ల తరుపున రెండు బృందాలుగా విడిపోయి పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెల గుణ,గుణాలను, వంశ చరిత్రను వర్ణిస్తూ ఒకరిపై ఒకరు చమత్కారాలు, హాస్యోక్తులతో ఆద్యంతం కార్యక్రమాన్ని రక్తికట్టించారు. తదుపరి హాజరైన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

కార్టూ'నిజం'



ఆడుకుంటూ బావిలో పడి బాలుడు దుర్మరణం 3లో

దయనీయంగా రైతులు పరిస్థితి 9లో

ఇఒ దంపతులకు శుభలేఖను అందిస్తున్న అర్చకులు

ఆలయ ఇఒకు శుభలేఖ అందజేత

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం సత్య దేవునికి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల శుభలేఖను ఆలయ ఇఒ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వీళ్ల సుబ్బారావుకు అర్చకులు అందించారు ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్బయ్య, ఇంద్రగంటి బుల్లి ఆధ్వర్యంలో సహచర అర్చకులు ఆలయ లాంఛనాలతో కొండ దిగినన్న ఇఒ ఇంటికి వెళ్లి కుటుంబ సమేతంగా స్వామివారి కల్యాణానికి రావాలని శుభలేఖ ఇచ్చి ఆహ్వానించారు

అశేష సంఖ్యలో గోశాల సందర్శన

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం ఆవరణలో అధికారులు ఏర్పాటు చేసిన గోశాలను అశేష సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారు. కొండపైన కొండ దిగువనా ఉండే గోశాలలో భక్తులు సందర్శనార్థం అధికారులు మార్పులు చేశారు. నిత్యం గోవులకు పౌష్టికాహారం అందించే విధంగా పచ్చగడ్డి, దాణా వంటివి ఏర్పాటు చేశారు. వాతావరణాన్ని తట్టుకునే విధంగా గోవులకు రక్షణ షెడ్లు, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్యులతో ఎప్పటికప్పుడు పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆవు పేడతో పిడకలు చేయించి హోమాలకు, భోగి మంటలకు ఉపయోగపడేలా విక్రయాలు చేస్తున్నారు. దేవస్థానానికి సమకూరే ఆదాయాల్లో గోశాల కూడా తన వంతు పాత్ర పోషిస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు

కనుల విందుగా రథ సేవ

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో ప్రతి ఆదివారం స్వామి అమ్మ వార్లకు నిర్వహించే రథసేవకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. లోక ప్రదాత ఆరోగ్య దాతగా కొలిచే సూర్య భగవానునికి రవి వారం ప్రీతికరమైన దినంగా భక్తులు భావిస్తారు. దీంతో ప్రతి ఆదివారం కొండపైన రథ సేవను నిర్వహిస్తున్నారు. భక్తులు అశేష సంఖ్యలో పాల్గొంటున్నారు. దాత సహకారంతో నాణ్యమైన కేకుతో తయారు చేయించి ఇచ్చిన సూర్య రథంపై ప్రతి ఆదివారం స్వామి అమ్మవార్ల ప్రాకార సేవ నిర్వహిస్తారు. భక్తులు భాగస్వామ్యంతో నిర్వహించే ఈ రథసేవలో ఇఒ వీర్ల సుబ్బారావు కుటుంబ సమేతంగా పాల్గొంటున్నారు.

డిజిటల్ పేమెంట్స్‌కు ప్రాధాన్యత

ప్రజాశక్తి - అన్నవరం



అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో సాంకేతికతను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ఇఒ సుబ్బారావు డిజిటల్ ప్లాట్ ఫామ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా భక్తులు వినియోగించుకునే అన్ని సేవా టికెట్లకు, వసతి గదులకు సంబంధించి ఆన్‌లైన్ పేమెంట్ వ్యవస్థను మరింత సులభతరం చేశారు. గత పాలనా అధికారులు ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. అయితే కొంతమంది సిబ్బందికి ఈ టెక్నాలజీ అవగాహన లేక నగదు ఇచ్చే టికెట్లు తీసుకోవాలని భక్తులను తిప్పి పంపించేవారు. దీనితో భక్తులు ఎటిఎంల వద్దకు లేదా కొండపై షాపుల వారి వద్దకు వెళ్లి నగదును తెచ్చుకోవాల్సి వచ్చేంది. ఈ సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఇఒ సుబ్బారావు భక్తులు వినియోగించే సేవా టికెట్లు, ప్రసాదం విక్రయాలు, వసతి గదులకు నగదు చెల్లించి తీసుకునే అన్ని కౌంటర్ల వద్ద వద్ద ఫోన్ పే, పెటిఎం, ఇతర ఆన్‌లైన్ పేమెంట్లను, ap.temples.gov.in ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో భక్తులు హర్షం వ్యక్త చేస్తున్నారు.

అమృతమయం సత్యదేవుని ప్రసాదం

సాలిన రెండు కోట్ల ప్యాకెట్ల విక్రయం

ప్రజాశక్తి-అన్నవరం

ప్రసాదం అనగానే ఎవరికైనా తిరుమల లడ్డూనే గుర్తొస్తుంది. ఆ ప్రసాదానికి అంత ప్రాముఖ్యత అంతటి పవిత్రతగా పేరుంది. ఆ తర్వాత అమృతతుల్యం లాంటి ప్రసాదం అన్నవరం సత్యదేవుని ప్రసాదమే. గోధుమ నూకతో తయారు చేసే ఈ ప్రసాదానికి దేశంలోనే ప్రత్యేకత ఉంది. విస్తరాకులో లభించే ఈ ప్రసాదాన్ని భక్తులు ఎంతో ఇష్టంగా స్వీకరిస్తారు. ఎంతో సుచితో శుభ్రతతో చేసే ఈ ప్రసాదానికి గతేడాది భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ గుర్తింపు కూడా లభించింది.

సాలీనా సుమారు రెండు కోట్ల ప్యాకెట్ల ప్రసాదం విక్రయాలు జరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ప్రసాదం తయారీలో అధికారులు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రసాదం తయారు చేసే బూతాది విభాగంలో ప్రతి రోజూ 9 మంది వంట కుక్‌లు, 20 కళాయిల్లో ఉదయం, సాయంత్రం రెండు సార్లు ప్రసాదాన్ని తయారు చేస్తారు. సంప్రదాయ బద్ధంగా గిరిజనుల నుంచి సేకరించిన విస్తరాకుల్లో 58 మంది

ప్రసాదం ప్యాకెట్లను తయారు చేస్తున్న కార్మికులు

కార్మికులు ఈ ప్రసాదాన్ని కడతారు. బంగి ప్రసాదం కూడా రోజుకు 4 కళాయిల ద్వారా తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన ప్రసాదాన్ని 150 గ్రాముల చొప్పున ప్యాకింగ్ చేస్తారు. ఈ పాకెట్లను కొండపైన రెండు కౌంటర్లు, కొండదిగువున ఒకటి, బైపాస్‌లో స్వామి వారి నమూనా ఆలయం వద్ద, కొత్త నమూనా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా విక్రయిస్తారు. స్వామి వారి ప్రసాదం తయారీకి ఉపయో గించే ముడిసరుకు నాణ్యత గల గోధుమలు, డెయిరీ ఆవునెయ్యి, పంచదారను ఉపయోగిస్తారు. బంగి ప్రసాదం తయారీకి కరాచీ నూక, నెయ్యి, పంచదార వినియోగిస్తారు. బంగి ప్రసాదం ఎక్కువ రోజులు నిల్వ ఉండడం వల్ల సుదూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు ఎక్కువ కొనుగోలు చేస్తుంటారు. అందుకే రోజుకు ఈ బంగీ ప్రసాదం సుమారు 2వేల ప్యాకెట్లు విక్రయాలు జరుగుతాయి. దీనితో పాటు వేల సంఖ్యలో జరుగుతున్న స్వామి వారి వ్రతాలకు అవసరమయ్యే ప్రసాదాన్ని కూడా ఇక్కడ తయారు చేస్తున్నారు. గోధుమ మరియు, బంగీ ప్రసాదం ప్యాకెట్లు అపరిమిత సంఖ్యలో తయారు చేసి అందించే యంత్రాంగం దేవస్థానం బూతాది విభాగంలో ఉంది. భక్తులకు మరింత తాజా ప్రసాదాన్ని అందించాలని ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి ప్రసాదాన్ని ఎప్పటికప్పుడు తయారు చేసి భక్తులకు అందిస్తున్నట్లు ప్రసాదం విభాగం అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.

నిత్యాన్నదానానికి అపూర్వ స్పందన

ఏటా పెరుగుతున్న విరాళాలు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం కొండపైన నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి అపూర్వ స్పందన లభిస్తోంది. 1988 నుంచి నిరంతరాయంగా నిర్వహిస్తున్న ఈ నిత్యాన్నదాన పథకాన్ని అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నిర్వహిస్తున్నారు. దీంతో క్యాపిటల్ విరాళాలు 2023-25లో 3,61,31,415 మంది దాతలు ఉన్నారు. తరువాత 10 శాతం అంటే 1,37,80,450 మంది దాతలు పెరిగారు. 2024.25లో 35.4 శాతం మంది దాతలు ద్వారా రూ.64 కోట్లు డిపాజిట్లు వచ్చాయి. దీనిపై వచ్చే రూ.4.5 కోట్ల వడ్డీతో ఈ ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదాన పథకం ద్వారా నిత్యం ఉచిత భోజన సౌకర్యాన్ని అన్నదాన విభాగం ద్వారా కల్పిస్తున్నారు. ప్రతి రోజూ నాలుగు నుంచి ఐదువేల మందికి ఈ అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం 55 మంది సిబ్బందితో భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా వితరణ చేస్తున్నారు. అదేవిధంగా భక్తులకు అల్పాహారం అందించే ఉద్దేశంతో ప్రతి రోజూ ఉదయం పులిహోర, దద్దోజనం వితరణ

జరుగుతుంది. ఈ పథకానికి స్పందన పెరగడంతో క్యూ లైన్ వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా ప్రస్తుత ఇఒ సుబ్బారావు సరికొత్త ఆలోచనతో ఇటీవల బఫే పద్ధతిలో భోజనాలు ఏర్పాటు చేశారు. దీని వల్ల సమయపాలన కలిసొస్తుందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

బాలికల భవితకు భరోసా కరువు

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయాలని చూసినా పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆచరణకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది. నిధులు విడుదల చేయకపోవడంతో లబ్ధిదారుల చేతికి సాయం అందలేదు.

ఆడపిల్లలకు లబ్ధి

ఈ పథకం అమలయినపుడు పేద, మధ్యతరగతి వర్గాల ఆడపిల్లలకు లబ్ధి చేకూరేది. ఒక ఆడ పిల్లకు రూ.లక్ష, ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికీ రూ.30 వేలు లబ్ధి చేకూర్చేలా 2005లో ఈ పథకానికి రూపకల్పన చేశారు. పుట్టిన పాప జనన ధ్రువీకరణ పత్రం, తల్లి ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ తదితర వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారు. ఐసిడిఎస్, ఐకెపి ద్వారా అర్హులను ఎంపిక చేసి పాప పుట్టిన మరుక్షణమే తొలి విడతగా రూ.2,500, రెండేళ్ల రెమ్యూనరేషన్ వైద్య సేవల కోసం ఏడాదికి రూ.1000 మంజూరు చేసేవారు. పాపకు 3,4,5 ఏళ్ల వయసుకు రాగానే పౌష్టికాహారం కోసం ఏటా రూ.1500, విద్యాభ్యాసం నిమిత్తం ఒకటి నుంచి 5వ తరగతి వరకు ఏడాదికి రూ.2 వేలు, విద్యాభ్యాసం నిమిత్తం 6,7,8, తరగతుల్లో రూ.2,500, 9,10 తరగతుల్లో రూ.3 వేలు, ఇంటర్‌లో ఏడాదికి రూ.3500, డిగ్రీలో ఏడాదికి రూ.4 వేల చొప్పున వచ్చేవారు. డిగ్రీ పూర్తయిన తర్వాత రూ.లక్ష, ఇంటర్‌తో చదువు ఆపేస్తే రూ.50 వేల చొప్పున జమ చేయాలని గత ప్రభుత్వ హయాంలో నిర్ణయించారు. ఈ పథకం కింద నమోదైన ఆడ పిల్లల గార్డియన్‌కు బీమా సౌకర్యం కల్పించారు. సంబంధిత వ్యక్తి సహజంగా మరణిస్తే రూ.30 వేలు, ప్రమాదంలో వైకల్యం కలిగితే రూ. 37,500, మృతి చెందితే రూ.70 వేలు ఇచ్చేలా పథకంలో పొందుపరిచారు. ఈ నేపథ్యంలో అప్పట్లో అనేక మంది లబ్ధిదారులు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు.

2013 తర్వాత నిపిలివేత

2005-06లో ప్రారంభమైన ఈ పథకం కింద 2012-13 వరకు మాత్రమే ఈ పథకాన్ని అమలు చేశారు. అప్పట్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 68 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో సంవత్సరం లోపు పిల్లలకు 4,672 మంది, రెండేళ్ల లోపు పిల్లలు 61,592 మంది అర్హులుగా ఉన్నారని గతంలో అధికారులు గుర్తించారు. 20 ఏళ్ళు దాటిన వారికి మెచ్యూరిటీ బాండ్లు జారీ చేస్తామని కూడా చెప్పుకొచ్చారు. కానీ అనేక దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. ఇది 2013 వరకు పథకం పరిస్థితి. 2013 మే నుంచి ఈ పథకాన్ని నిలిపివేశారు. ఈ పథకం స్థానంలో బంగారు తల్లి పథకాన్ని తీసుకొచ్చినా అమలు చేయలేదు.

తల్లిదండ్రులు ఎదురు చూపులు

బాలికా సంరక్షణ కోసం భరోసా ఇస్తూ పథకాన్ని అమలు చేయాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గత ప్రభుత్వంలా కాక బాలికలకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తక్షణమే ఆడపిల్లల భవిష్యత్తు కోసం నూతన పథకాన్ని తీసుకొచ్చి అమలు చేస్తేకాస్తయినా ఊరట లభిస్తుందని సామాన్య వర్గాలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో బాలికల భరోసా కోసం గతంలో అమలైన సంరక్షణ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.

తడి, పొడి చెత్త సేకరణ చేపట్టాలి

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రతీ గ్రామ పంచాయతీలోనూ తడి పొడి చెత్త సేకరణ చేపట్టాలని, అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని కొత్తపేట ఆర్‌డిఒ కె.శ్రీకర్ ఆదేశించారు. బుధవారం రావులపాలెం లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. తడి పొడి చెత్త సేకరణ సేకరించిన చెత్తను ఈ సంపద కేంద్రాల వద్ద ఏ విధంగా వర్మి కంపోస్టు తయారు చేస్తున్నారు అనేదానిపై గ్రీన్ అంబాసిడర్లను అడిగి తెలుసుకున్నారు. వర్మీ కంపోస్ట్ మరింత ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలా తయారైన వర్మి కంపోస్టు మార్కెటింగ్ పై ఆరా తీయగా కొనుగోలు దారులు తక్కువగా ఉంటున్నారని ఎంపిడిఒ ఈ.మహేశ్వరరావు ఆర్‌డిఒ దృష్టికి తీసుకెళ్లారు.

LOST FIXED DEPOSIT BOND

I have lost my Fixed Deposit Bond No.**30600417150**, dated 03-10-2022 of The Krishna District Co-Operative Central Bank Ltd., while I was collect waste papers and delivery to Municipal Health Worker in Kakinada, 10 days back.

If found kindly contact:

ACHUKOLA NAGA VENKATA LAKSHMI SUMANI
W/o. A.Jagan Mohan, #16-23-D4
Surya Apartments, Road No.3,
Pallamraju Nagar, Kakinada Urban,
Kakinada Dist. Cell: **8374743063**

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు

E.P.No.68/2023 in O.S.492/2019

Between:-
Baruvu Nageswara Rao ...Petitioner/ D. Hr
And
Gudala Lakshmi alias Sri Lakshmi ....Respondent/J.Dr

To:
Gudala Lakshmi alias Sri Lakshmi, W/o. Sairambabu, D/o Kadali Krishna Murthy, Hindu, Female, Age 50 years, Business, resident of Undrajavaram (V) & (M) E.G.Dist.,

పై నెంబరు డిక్రి బాకీ వసూలు నిమిత్తం మీ తాలుకు E.P షెడ్యులు ధాఖలు ఆస్తి వేలం వేయించమని కోరుచు పీటిషన్ దాఖలు చేసినందున పిటిషనర్ - D.H.R కోర్టు ద్వారా మీకు నోటీసును పంపించి ఉన్న మీరు తీసుకోకుండా ఎవైడ్ చేస్తున్నందున సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా నోటీసు మీకు తెలియపరుచున్నందున, మీరు పై నెంబరు దావా వాయిదా ది. **20-06-2025వ తేదీన ఉదయం గం. 10:30 ని॥లకు** స్వయంగా గాని లేదా మీ తరుపున అడ్వకేట్ గారు ద్వారా గాని కోర్టుకు హాజరై తమ ఆక్షేపనలు తెలియపరుచుకొనవచ్చును. లేనియెడల సదరు గౌరవ న్యాయస్థానం వారు ఏకపక్షంగా తీర్మానము చేయుదురు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కామన మునిస్వామి
అడ్వకేట్, తణుకు
సెల్: 94414 47403

తణుకు
తేది:07-05-2025

నాచు సాగు పైలట్ ప్రాజెక్టుకు ప్రణాళిక

ప్రజాశక్తి - అమలాపురం

తీర ప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పర్యావరణ అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జిల్లాలో సముద్రపు నాచు సాగును (సి వీడ్ ఫామింగ్) పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు నిపుణులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రాజెక్టును అమలు చేయడానికి ముందడుగులు వేస్తున్నారు.సముద్రపు నాచు సాగు పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తమిళనాడు మండపం లోని సిఎస్ఐఆర్, సిఎస్ఎం సిఆర్ఐలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సముద్రపు నాచు జాతులలో అనుభవమున్న డాక్టర్ సతీష్, జిల్లా మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ ఇతర నిపుణులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఎస్ఐఆర్ మండపం శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.సతీష్, అమలా పురం ఆర్డిఒ కె.మాధవి, జిల్లా ఫిషరీస్ అధికారి పివి.శ్రీని వాసరావు, డిఆర్డిఎ పీడీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

అల్లూరు సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాసంఘాల నాయ కులు బుధవారం పూలమాలులు వేసి నివాళులర్పించారు.

ముమ్మిడివరం: నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బళ్ళగేటు సెంటర్ లోని సిఐటియు కార్యాలయం వద్ద అల్లూరి వర్ధంతి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత అల్లూరి చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు,, సిఐటియు జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, సిఐటియు కార్యకర్తలు నిమ్మకాయల వెంకటేష్, కాకి రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దొమ్మేటి వీర రాఘవులు, అనసూరి లక్ష్మణరావు, పశ్చిమాల శివకుమార్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ తులసి రావు, యలమంచిలి బాలరాజు, నిమ్మకాయల లక్ష్మి, తలుపులమ్మ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ద్రాక్షారామంలో పిడిఎస్యు-పివైఎల్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. **కపిలేశ్వరపురం:** అంగంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి నిర్వహించారు. **ఆత్రేయపురం**: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ముమ్మిడివరంలో సిఐటియు ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి

కుండలేశ్వరం వద్ద కుంగిన ఏటిగట్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

కుంగిన ఏటిగట్టు నిర్మాణాన్ని చేపట్టాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

మురమళ్ల నుంచి పల్లంకూరు వరకు వెళ్లే ఏటిగట్టు కుండలేశ్వరం పుష్కర ఘాట్ సమీపంలో కుంగిపోవడంతో ఆ ప్రాంతంలో ఏటిగట్టు నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాదలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కుండలేశ్వరం వద్ద కంగిన ఏటిగట్టు ప్రాంతాన్ని వారిరువురు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీరప్రాంత గ్రామమైన కాట్రేనికోన మండలం నుంచి మురముళ్ళ, యానాం, కాకినాడ వెళ్లేందుకు ప్రజలకు ఏటిగట్టు ప్రాంతం ఎంతో అనువుగా ఉంటుందన్నారు. దగ్గర మార్గం కావడంతో నిత్యము ఏటుగట్టుపై వేలాదిమంది ప్రయాణిస్తూ ఉంటున్నారు. రాత్రి సమయాల్లో ఆ ప్రాంతంలో అనేకమంది వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు వెంటనే స్పందించి కంగిన ఎటుగట్టు ప్రాంతాన్ని పునర్మించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని రాజంపేట గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడికి సంబంధించిన వివరాలను ఎస్ఐ రామ్కుమార్ తెలిపారు. రాజంపేట శివారులో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో దాడి చేయగా పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.8,270 నగదును స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్కుమార్ తెలిపారు.

తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

సిఎంను అవమానపరిచే రీతిలో ముగ్గళ్ల గ్రామానికి చెందిన ఓబులనేని కృష్ణ చైతన్య ఫొటోలతో సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నాడని బూలా రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల కాలంలో పోలీసులు పేకాట శిబిరాలపై దాడులు చేసి రౌడీ షీటర్ గద్దె నానిని అరెస్టు చేశారు. గతంలో పలు గొడవలు, అల్లర్లు సృష్టించిన కారణంగా అతనిపై పోలీసులు రౌడీ షీట్ తెరిచారు. ఈ నేపథ్యంలోనే షీటర్ తో సిఎం' అంటూ సోషల్ మీడియాలో కృష్ణ చైతన్య పోస్ట్ చేశాడు. దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామ్కుమార్ కేసు నమోదు చేశారు.

ఎక్సైజ్ దాడుల్లో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

సాగిపాడు గ్రామంలో దేవరపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్ఐ బి.శ్రీనివాసరావు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ సిఐ తెలిపిన వివరాల ఇవి..సాగిపాడులో నాటు సారా విక్రయిస్తున్న మేక తాతరావును అరెస్టు చేశారు. అతని వద్ద నుం చి 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

పని దినాలు పెంచాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న వేతనదారులకు గుర్తించిన పనుల కంటే అదనంగా పనులు కల్పించాలని ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట్ రామన్ అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన ఎపిఒ తదితరులతో సమావేశం నిర్వహించారు.

గడ్డి మందు తాగిన యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని పులిమేరుకు చెందిన నేడుబోయిన గంగా ప్రసాద్ (35) ఈ నెల 5 వ తేదీన గడ్డి మందు తాగాడు. అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందాడు. వివరాలు ఇవి.. ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగిన ప్రసాద్ను అతని కుటుంబ సభ్యులు వెంటనే కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. ఎస్ఐ వి.మౌనిక ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

ఆడుకుంటూ బావిలో పడి బాలుడు దుర్మరణం

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని అయోధ్యరామపురంలో కొంతమంది బాలురు ఆట ఆడుకుంటూ ఉండగా ఏడేళ్ల వయసున్న బాలుడు చావా హేమంత్ ప్రమాదవశాత్తు బావిలో పడ్డాడు. అది గమనించిన స్థానికులు పెద్దాపురం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చి బాలుని బయటకు తీసే ప్రయత్నం చేశారు. అల్యూమినియం నిచ్చెళ్లను ఉపయోగించి గజ ఈతగాళ్ళను బావిలో దింపి బాలుని వెలికి తీయగా అప్పటికే బాలుడు మృతి చెంది ఉండడాన్ని గుర్తించారు. సాయంత్రం ఏడు గంటల సమయంలో ఈ సంఘటన జరగగా చీకటి పడిన కారణంగా సుమారు రెండు గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది, స్థానిక ప్రజలు శ్రమించి బాలుని వెలికి తీసేందుకు ప్రయత్నం చేశారు. అప్పటికే బాలుడు మృతి చెందాడు.

ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - మామిడికుదురు

సోషల్ మీడియాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్ల అనుచిత వాఖ్యలు చేసిన గోగన్నమఠం శివారు ముత్యాల పాలెంకు చెందిన కర్రి మోహన కనకదుర్గారావు ను అరెస్టు చేశామని పి.గన్నవరం సిఐ రుద్రరాజు భీమరాజు, నగరం ఎస్ఐ ఎ.చైతన్య కుమార్లు తెలిపారు నగరం పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు పై నిఘ ఉంటుందన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL
1st ADJ JUDGE AT KHAMMAM
MATOP No. 112/2025

Between:
Cheruku Pratap Reddy ...Claim petitioner
And
1. Kattula Papa Rao (Driver) and others .... Respondents

NOTICE

To
R1) Kattula Papa Rao, S/o Kondaiah, Age: 42 years, Occu: Driver of Bus bearing No.DD-01-N-9899, R/o H.No.45-34-4, Near Abhi Hospital, Rajahmundry, East Godavari District, Andhra Pradesh, is the Respondent No.1 herein.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్, రెస్పాండెంట్ నెం.1 అయిన మీపై మోటారు వాహన ప్రమాద నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 16-6-2025న వాయిదా ఉన్నది. ఆ రోజున మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ది. 16-6-2025 న ఉ॥ గం॥.10-30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టువారి అనుమతితో//

తుళ్ళూరి కృష్ణారావు,
న్యాయవాది, ఖమ్మం,
సెల్: **9959583995**

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కాకినాడ
I.A. No. 176 / 2024 in **O.S. No. 81 / 2023**

Between:
పంపన వెంకటేశ్వరరావు
-పిటిషనర్/ ప్లయింటిఫ్
మరియు
మేడిశెట్టి సురేష్ & యితరులు
-రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్

To:
R-6: వాసంశెట్టి లోవకుమారి, W/o. బుచ్చిబాబు, వయస్సు 30 సం॥లు, R/o. చీడిగ, కాకినాడ రూరల్, కాకినాడ JCJC లిమిట్స్.

R-10: కంచి నాగ రాజ్యలక్ష్మి, W/o. జనార్ధన సుధాకరరావు, వయస్సు 54 సం॥లు, R/o. డోర్ నెం: ఎ27/305, అన్నాజీగూడ, సంస్కృతి టౌన్షిప్, పోచారం, గట్కేసర్, హైదరాబాద్.

పై నంబరు I.A. 176 / 2024 in O.S. 81 / 2023 నందు మీరు ఇరువురు 6వ మరియు 10వ రెస్పాండెంట్స్ అయివున్నారు. సదరు I.A. 176 / 2024 నందు మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినను మీరు అందుకొనుట లేదు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు ఆర్డరు వేసియున్నారు. కావున పై నంబరు I.A. 176 / 2024 in O.S. 81 / 2023 నందు పై కోర్టు వారి ఎదుట **ది. 25-6-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

కముజు శ్రీనివాసరావు
అడ్వకేట్, కాకినాడ
కాకినాడ సెల్: 8919531363
ది.07-5-2025 9908265647

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, PITHAPURAM
EP No. 20/23 in **OS NO. 438/2008**

Between:
K.Govinda Rao ***...DHR/Plaintiff***
AND

1. Annamreddy Venkata Ramana, S/o Gangaraju, aged 55 years, K.O.Mallavaram, Tuni Mandal. ***-4th Jdr/Defendant***
2. Petla Veerraju, W/o Appala Naidu, aged 65 years, Dharmasagaram Village, Narsipatnam Mandal. ***-6th Jdr/Defendant***
3. Yeka Ammaji, W/o Raju, aged 45 years, K.O.Mallavaram, Tuni Mandal. ***-7th Jdr/Defendant***
4. Annamreddy Ammanna, W/o late. Appalanaidu, aged 56 years, Housewife, K.O.Mallavaram Village, Tuni mandal. ***-8th Jdr / Defendant***
5. Annamreddy Varalaksmi, W/o late. Satyanarayana, aged 56 years, Aged 56 years, Housewife, Dharmasagaram, Narsipatnam mandal. ***-11th Jdr/Defendant***
6. Annamreddy Surya Chandra Raghu Ram, S/o late. Satyanarayana, aged 30 years, Dharmasagaram Village, Narsipatnam Mandal ***-12th Jdr/Defendant***
7. Petla Vijayalakshmi, W/o Satti Babu and D/o late. Satyanarayana, aged 37 years, Dharmasagarad, Narsipatnam mandal. ***-13th Jdr/Defendant***

పై నెంబరు అమలు పిటిషను యందు కోర్టు ద్వారా పంపిన సేల్ నోటీసులను JDr's/ Defendants తీసుకొనకుండా తప్పించుకొనుచున్నారు. కావున **దివి. 09-5-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలెను. అట్లు కాని యెడల JDr's/ Defendants మీ పరోక్షంలో కేసు నిర్ణయింపబడును. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేర చేసిన నోటీసు.

జి.డి.ప్రసన్నకుమార్, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9395389211

పత్రికా ప్రకటన
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులుతో)
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE
RAMACHANDRAPURAM
O.S. No. 417/2018

Between:
Ramesh Kumar Jain **...Plaintiff**
And
Palleti Veera Raghavulu (Died) & Others **...Defendants**

4th Defendant.
Palleti Srinu, S/o Late Veera Raghavulu, Age 35 years, Hindu, R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr. B.R.Ambedkar Kona Seema District (Erstwhile East Godavari District)

5th Defendant.
Palleti Rambabu, S/o Late Veera Raghavulu, Age 30 years, Hindu, R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr. B.R.Ambedkar Kona Seema District (Erstwhile East Godavari District)

6th Defendant.
Lanka Baby, W/o Rambabu, D/o Late Veera Raghavulu, Age 40 years, Hindu, R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr. B.R.Ambedkar Kona Seema District (Erstwhile East Godavari District)

7th Defendant.
Kommu Satyavathi, W/o Yakob, D/o Late Veera Raghavulu, Age 38 years, Hindu, R/o Tadipalli Village, Ramachandrapuram Mandal, Dr. B.R.Ambedkar Kona Seema District (Erstwhile East Godavari District)

పై నెంబర్ గ్రంథంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై దావా ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యయములు దావా సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు దావా సమన్ల అమలు జరుపుటకు ది.వి. **09-05-2025** తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **ది.వి.09-05-2025** తేదీన ఉదయం **10-30** ని॥లకు హాజరు అయ్యి మీ తరుపున అక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చెయ్యగలరు.

K. Govinda Rajulu
రామచంద్రపురం Advocate, Kunduru,
తేది.06-05-2025 సెల్9866470830

బాధితులకు చెక్కులను అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గున్నేపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన నాగాబత్తుల రాంబాబు, కాంద్రేగుల వెంకటలక్ష్మి లకు సిఎం రిలీఫ్ ఫండ్ సాయం అందింది. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న బాధితులు నాగాబత్తుల రాంబాబుకు రూ.82,096, కాంద్రేగుల వెంకటలక్ష్మికి రూ.1,11,008 వంతున సిఎం రిలీఫ్ ఫండ్ సాయం మంజూరు అయ్యింది. అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు సహకారంతో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు, బిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి చేతుల మీదగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరిని మానవత్వంతో సిఎం చంద్రబాబు ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి శ్రీరామ్మూర్తి, చొల్లంగి సాయిబాబు, కొడమంచిలి సత్యనారాయణ, పేరాబత్తుల నాగభూషణం, పెద్దిరెడ్డి సురేష్, కాంద్రేగుల సత్యనారాయణ, నాగాబత్తుల ఏడుకొండలు, పెద్దిరెడ్డి రామకృష్ణ, పెద్దిరెడ్డి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రిలే దీక్షలు బూటకం

ప్రజాశక్తి - కొత్తపేట

ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంలో రైతులు అన్యాయం జరుగుతోందని వైసిపి నేతలు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న రిలే దీక్షలు బూటకపు దీక్షలు అని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలు కాపాడుట కోసం, ఒకపక్క ప్రభుత్వం కృషి చేస్తుంటే వైసిపి నేతలు నాటకాలు మొదలు పెట్టారన్నారు. జిల్లాలో మరొక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. జిల్లాలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా మరొక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించనుందన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ పరిమితిని కొద్ది రోజులు క్రితమే ప్రభుత్వం పెంచిందన్నారు. ఇంకా పరిమితి పెంచి ధాన్యం కొనుగోలు చేయాలని ఇటీవలే వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కోరడం జరిగిందన్నారు. రైతులను ఆదుకోవడంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు.

ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని వద్దిపర్రు గ్రామంలో బుధవారం రాజమహేంద్రవరంలో ఫణీంద్ర స్కానింగ్ సెంటర్ సౌజన్యంతో ఆర్ఒ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. ఈ ఆర్ఒ ప్లాంట్ కొత్తపేట నియోజకవర్గం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు బుధవారం ప్రారంభించారు.

జనసేన క్రియాశీలక కిట్ల అందజేత

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వల్లూరులో బుధవారం మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్ల ఆత్మీయ సమావేశం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి వేగుళ్ల లీలాకృష్ణ స్వగృహం నందు నిర్వహించారు. నాలుగో విడతలో జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసిన వాలంటీర్లకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పంపించిన కిట్లను లీలాకృష్ణ అందజేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకోసం రూ.5 లక్షల ప్రమాద బీమా ప్రవేశ పెట్టిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అన్నారు. సభ్యత్వ నమోదు సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, బీమా క్లెయిమ్ సమయంలో ఆలస్యం సమస్యలను వాలంటీర్లు ప్రస్తావించగా వాటిని పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వాలంటీర్స్ తాడాల రామకృష్ణ, రామిశెట్టి రాజా, అబ్బిశెట్టి దుర్గబాబు, బొమ్మన సతీష్ కుమార్, పైడిమైళ్ళ సతీష్, యర్రంశెట్టి ఫణి, సుందరపు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడి ధాన్యం అక్కడే

- ఆందోళన చెందుతున్న రైతులు
- ప్రకటనలకే పరిమితమవుతున్న నాయకులు
- దక్కని గిట్టుబాటు ధర
- ప్రభుత్వమే కొనుగోలు చేయాలంటున్న రైతులు

ద్రాక్షారామంలో ధాన్యం పోగు చేసుకుంటున్నా రైతులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడవద్దు అని నాయకులు చేస్తున్న ప్రకటనలు పత్రికలకే పరిమితం అవుతున్నాయని ఎక్కడ ధాన్యం అక్కడే ఉందని రైతన్నల ఆందోళన చెందు తున్నారు. ఒక రోజు ఎండ ఒక రోజు వర్షంతో వాతావరణం రైతులను ఆందోళన గురిచేస్తుందని ఈ తరుణంలో దళారులు , మిల్లర్లు కుమ్మక్కై కేవలం రూ.1500కే కొనుగోలు చేస్తున్నారని ప్రతి రైతు రూ.200 పైగా నష్టపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాళ్వా పంటలు పండి ధాన్యం పెద్ద ఎత్తున దిగుబడి రాగా రైతన్నలు మెయిన్ రోడ్ల వెంబడి ధాన్యాన్ని రాసులుగా పోసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.1725 కు ఎక్కడ కొనుగోలు చేయకపోవడంతో ఇదే అదనంగా మిల్లర్లు,దళారులు కుమ్మకై రూ.1450 నుంచి రూ.1500 మధ్య కొనుగోలు చేస్తున్నారు. దీంతో తక్కువ ధరకు అమ్మటం ఇష్టం లేని రైతులు రోడ్ల వెంబడి ధాన్యాన్ని నిలువ చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పలు ప్రజాసంఘాలు నాయకులు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చారు దీంతో ప్రభుత్వం ధాన్యం ఎలా ఉన్నా రూ.1725కు కొనుగోలు చేస్తామని ప్రకటించింది ఈ నేపథ్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి రామచంద్రపురం నుంచి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని ప్రకటించారు అయితే క్షేత్రస్థాయిలో ఇది అమలు కావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.1725కు ఎవరు కొనుగోలు చేయడం లేదని మిల్లర్లు ధర తగ్గించి దళారులతో రూ.1500కే కొనుగోలు చేస్తున్నారని రైతులు తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మళ్లీ వర్షం కురవడంతో రైతన్నలు ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలో తెలియక అయోమయాన గురవుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల్లో సొసైటీలో ఎక్కడా కొనుగోలు చేయకపోవడంతో మద్దతు ధర కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. వాతా వరణ పరిస్థితులు మళ్లీ అనుకూలించకపోవడంతో వర్షాలు వస్తే ఆయిన కాడికి ధాన్యం అమ్ముకోవాల్సి వస్తుందేమోనని పండిన పంటకు ఫలితం దక్కుతుందా లేదా అని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారులు ప్రకటనలకే పరిమితం కాకుండా చిత్తశుద్ధితో ధాన్యం కొనుగోలు చేపట్టి రైతులకు మద్దతు ధర అందించాలని రామచంద్రపురం నియోజకవర్గంలోని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వం ఒక గింజ కూడా కొనుగోలు చేయలేదు

దాళ్వా పంటను ప్రభుత్వం సిఎంఆర్ ద్వారా ఒక గింజ కూడా కొనుగోలు చేయలేదు. ధాన్యం మద్దతు ధర లేక రైతులు ఎదురుచూస్తున్నారు. కేవలం ప్రకటనలే తప్ప అధికారులు ఎవరూ ధాన్యం కొనుగోలు చేయలేదు. ఇప్పటివరకు మిల్లర్లు దళారులు కొమ్మక్కై ధరను రూ.15 00కి నిర్ణయించారని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.1720 రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవా లని సిఎంఆర్ ద్వారా కొనుగోలు చేపట్టాలని కోరుతున్నా.

-భావన నరేష్ , రైతు, ఎర్ర పోతవరం

రైతులను ఆదుకోవాలని వైసిపి ఆందోళన

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర వైసిపి పిలుపు మేరకు రామచంద్రపురం నియోజక వర్గంలోని ఆ శ్రేణులు రైతులను ఆదుకోవాలని మద్దతు ధర చెల్లించా లని, ధాన్యం కొనుగోలు చేపట్టాలని కోరుతూ బుధవారం నిరసన దీక్షకు పూనుకున్నారు. అనంతరం వైసిపి రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు ఎంపిపి అంబటి భవాని, మహిళా విభాగం నాయకులు సతీష్ కుమారి, మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, శ్రీధర్, పంపన నాగమణి సుబ్బారావు, వైసిపి సర్పంచులు ఎంపిటిసిలు సభ్యులు కలెక్టర్ కార్యాలయానికి నిరసన దీక్షకు తరలి వెళ్లారు.

నిరసన దీక్షలో వైసిపి రామచంద్రపురం ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్, అంబటి భవాని తదితరులు

ఎంపిడిఒగా గిడ్ల భీమారావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట ఎంపిడిఒగా గిడ్ల భీమారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంబాజీపేట ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా విధులు నిర్వహించిన జివి.సరోవరరావు ప్రమోషన్‌పై అయినవిల్లి ఎంపిడిఒగా బదిలీ అయ్యారు. అయినవిల్లి ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తూ అంబాజీపేట ఎంపిడిఒగా గిడ్ల భీమారావు బాధ్యతలు స్వీకరించారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ ఎఒ ఎపిఎల్ నరసింహం, సీనియర్ అసిస్టెంట్ వివి.గిరిబాబు, జూనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, టైపిస్ట్ బల్దీప్, ఆఫీస్ సిబ్బంది గిడ్ల భీమారావకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒభీమారావు మాట్లాడుతూ అధికారులు, నాయకులు, అందరితో సమన్వయంతో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు. అర్హులైన లబ్ధిదా రులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సహకారంతో గ్రామాలలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.

ఎంపిడిఒ భీమారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపిపి, ఆఫీసు సిబ్బంది

అకాల వర్షంతో అవస్థలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండు వేసవిలో కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట తమ కళ్ళ ఎదుటే తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ధాన్యం కొనుగోలు వేగవంతంగా లేకపోవడం సరైన ధరలు ఇప్పించకపోవడంతో రైతులు మదన పడుతున్నారు. బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో పలుచోట్ల వరిచేలు నేలకొరిగాయి. రైతులు నిల్వ ఉంచుకున్న ధాన్యం రాశులను అకాల వర్షాలు ముచెత్తాయి. కె.గంగవరం మండలం పామర్రు హై స్కూల్ గ్రౌండ్ లో నిల్వ చేసుకున్న ధాన్యం రాశుల చుట్టూ వర్షం నీరు చేరుకుంది. అదేవిధంగా రోడ్ల వెంబడి ఆరబెట్టుకున్న ధాన్యం తడిసిపోవడంతో రైతన్నలు దిగులు చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది ఆచరణ సాధ్యం కావట్లేదు అని రైతులు వాపోతున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతన్నలు కోరుతున్నారు. **కపిలేశ్వరపురం:** వాయుగుండం ప్రభావంతో కపిలేశ్వరపురం మండలంలోని బుధవారం మధ్యాహ్నం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి పాఠశాలల ఆవరణలు, రహదారుల పైకి వర్షం నీరు ప్రవహించడంతో జలమయంగా మారింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి. జనాజీవనం స్తంభించింది వర్షం ప్రభావంతో లోతట్టు ప్రాంతాలకు నీరు చేరడంతో పలుఅవస్థలు పడ్డారు. కురిసిన వర్షానికి పంట పొలాల్లోకి, ఆరబెట్టిన ధాన్యంరాసులకు నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కారణంగా రహదారుల సైతం జలమయంగా మారడంతో వాహనదారులు ప్రయాణికులు ప్రజలు, అనేక ఇబ్బందులకు గురయ్యారు.

కపిలేశ్వరపురం లో రహదారిపైకి చేరిన వర్షం నీరు

రామచంద్రపురం మండలం శివల గ్రామంలో తడిసిన ధాన్యం

ఉగ్ర శిబిరాల ధ్వంసం భారత సైనిక సత్తాకు నిదర్శనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఉగ్ర శిబిరాల ధ్వంసం మన సైనిక సత్తాకు నిదర్శనమని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దీమా వ్యక్తంచేశారు. భారత సైన్యం పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పిందన్నారు. బుధవారం మండలంలోని వద్దిపర్రు గ్రామంలో జాతీయ జెండాలతో ఎంఎల్ఎ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం మారణకాండకు భారత్ పాకిస్థాన్లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపి విజయవంతంగా వాటిని ధ్వంసం చేసిన తీరు భారతీయులకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని అన్నారు. ఈ ఆపత్కాల సమయంలో భారతీయులంతా ప్రభుత్వానికి అండగా నిలబడి సైనికులకు మనోధైర్యాన్ని కల్పిద్దామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలి, ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఎంఎల్ఎ సత్యానందరావు పిలుపునిచ్చారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద బుధవారం భారీ అన్న దానం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం మూడవ సంవత్సరం సందర్భంగా కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆడిటర్ సుగంధం వీర వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజలు, నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుదాం...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని రాజమహేంద్రవరం నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం రూ.8 కోట్లతో రివర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినేడ్ అభివృద్ధి పనులకు గోదావరి గట్టున జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర కమిషర్ కేతన్ గర్గ్, రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ, ఎంఎల్సి సోమువీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, మాజీ ఎంఎల్సి ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. తొలుత శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్యాలరీలో నమూనా ఫోటోలను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నదీ తీరంలో ఉన్న రాజమహేంద్రవరం నగరాన్ని ఆహ్లాదకరంగా మార్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ప్రస్తుత నగర జనాభా 5 లక్షలు కాగా.. పుష్కర సమయంలో రోజూ 10 లక్షల మంది ఈ ప్రాంతానికి వస్తారనే అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. గత పుష్కరాల సమయంలో కేవలం పుష్కర ఘాట్లను మాత్రమే అభికృద్ధి చేసుకున్నామని.. కానీ ఈ పుష్కరాలు పూర్తి భిన్నంగా ఉండబోతున్నాయన్నారు. వచ్చే భక్తులకు పూర్తిస్థాయి సౌకర్యాల కల్పించడంతో పాటు నగర సౌందర్యాన్ని కూడా చూపబోతున్నట్లు కలెక్టర్ చెప్పారు. రాజమహేంద్రవరం అభివృద్ధిపై అధికార యంత్రాంగంతో పాటు ఇటు ప్రజాప్రతినిధులు నిత్యం దృష్టి సారిస్తున్నారని తెలిపారు. 2027 పుష్కరాల నాటికి నగరం మరింత అందంగా, ప్రజలకు సౌకర్యవంతంగా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అలాగే అఖండ గోదావరి ప్రాజెక్టు కింద కేంద్ర పర్యాటక శాఖ ద్వారా రూ. 100 కోట్ల నిధులు మంజూరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిధులలో రూ. 97 కోట్లు ఒక్క రాజమహేంద్రవరం నగరానికే కేటాయించగా.. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఎంఎల్సి సోము వీర్రాజు మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచడానికి పుష్కరాలే ఓ మంచి వేదిక అని చెప్పారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాజమ హేంద్రవరంలో నగర ప్రజలు పెనుమార్పులు చూడబోతున్నారని తెలిపారు. నగర కమిషనర్ కేతన్ గర్గ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్‌గా మార్చడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కల్చరర్ క్యాపిటల్‌గా ఉన్న రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజమహేంద్రవరం అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు చల్లా శంకర్‌రావు, గన్ని కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎంఎల్ఎలు శ్రీనివాస్, బలరామకృష్ణ

ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే ఆపరేషన్ సిందూర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

అవమాయకులైన పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే 'ఆపరేషన్ సిందూర్' అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని వెల్లడించారు. యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని... భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామని అన్నారు.

దమ్మెన్నులో ఆధార్‌లో మార్పులు చేయించుకుంటున్న గ్రామస్తులు

ఆధార్ శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలో ఏర్పాటు చేసిన ఆధార్ ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ వివివిఎస్.రామారావు కోరారు. బుధవారం దమ్మెన్నులో ఏర్పాటు చేసిన ఆధార్ ప్రత్యేక శిబిరంలో పలువురు ఆధార్ నమోదుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మీడియాతో మాట్లాడారు. తమ ఆధార్ కార్డుల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని సూచించారు. 5 నుంచి 18 సంవత్సరాల లోపు వయసు పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్ కొరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం ఉండ్రాజవరం, దమ్మెన్ను, సోమ, మంగళవారాల్లో సత్యవాడ, తాడిపర్రు, బుధ, గురువారాల్లో పాలంగి, సూర్యారావుపాలెం గ్రామాల సచివాలయాల్లో నిర్వహిస్తారని తెలిపారు.

కొవ్వూరులో నివాళులర్పిస్తున్న జువ్వల

అల్లూరికి ఘన నివాళి

ప్రజాశక్తి - కొవ్వూరు, కడియం

బిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి గిరిజనులకు అండగా అల్లూరి సీతారామరాజు పోరాటం సాగిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు అన్నారు. బుధవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానికంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి ఆశయాల సాధన కోసం సిపిఎం ముందుకు సాగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అటవీ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తుంటే ఆదివాసీల పక్షాన సిపిఎం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కగార్ పేరుతో అమాయక గిరిజనుల ప్రాణాలు బలి తీసుకుంటుందని, తక్షణం కగార్ ఆపరేషన్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అల్లూరి స్ఫూర్తితో వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్‌బాబు, నాయకులు దగ్గు అశోక్, కె.కనకారావు డి.రాధాకృష్ణ, ఎం.జ్యోతిబసు, ఎం.వీరబాబు, పాలచర్ల జగన్నాథం, వై.ఈశ్వరరావు, ఎస్.బాపిరాజు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కడియంలో అల్లూరి విగ్రహానికి చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి కళాసేవా సమితి అధ్యక్షులు అడపా సుబ్రహ్మణ్యం, భగత్‌సింగ్ సేవాసమితి అధ్యక్షుడు తమ్మిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి త్యాగాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు గారపాటి తాతబ్బాయి, బోనం సత్యనారాయణ, బొర్రా రామకృష్ణ, చిక్కాల శ్రీను, బరగట్ల సత్యనారాయణ, చల్లా అంజి, దాసరి ముత్యం, గానుగుల కామేశ్వరరావు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా నోటీసులు అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బుధవారం రాజమహేంద్రవరం ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు మాట్లాడుతూ కార్మిక హక్కుల హరించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని జరిగే సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్‌టిసిలో కాంట్రాక్టు కార్మికులు పెద్దఎత్తున దోపిడీకి గురవుతున్నారని, కనీస వేతనాలు పెంపుదల లేకుండా దీర్ఘ కాలంగా అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్నారని తెలిపారు. ఆర్‌టిసి యాజమాన్యం ఇస్తున్నటువంటి కొద్దిపాటి వేతనాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు అడ్డగోలుగా దోచుకుంటున్నారని తెలిపారు. అధికారులు జోక్యం చేసుకుని సర్కులర్ ప్రకారం జీతాలు కార్మికులకి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మే 20 జరిగే కార్మిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి బివిఎన్.పూర్ణిమరాజు ఆధ్వర్యంలో కార్మికులు రాజమండ్రి రైల్వే స్టేషన్ మేనేజర్ ఎబిఎస్.రంగనాధన్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణిమరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న 4 లేబర్ కోడ్స్‌ను రద్దుచేయాలని, రైల్వేలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, రైల్వే ప్రయివేటీకరణ ఆపాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని,రైల్వే లో నిరుద్యోగులకు నూతన ఉద్యోగాలు కల్పించాలని, ఖాళీ అయిన ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, తదితర డిమాండ్స్ సాధన కోసం ఈ నెల 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని నోటీసును అందజేశారు. .ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వంతం.రాంబాబు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు నోటీసును ఇస్తున్న సిఐటియు నాయకులు

గిరిజన విద్యార్థిని గంగోత్రికి అవార్డు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని గిరిజన ఆశ్రమ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులలో 540 అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన గంగోత్రిని కలెక్టర్ అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులను రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎన్ఎన్ నాయక్, డైరెక్టర్ ఎస్.భార్గవి చేతులు మీదుగా విద్యార్థిని ఎస్.గంగోత్రి అవార్డ్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థిని గంగోత్రి కలెక్టర్ ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంగోత్రిని కలెక్టర్ అభినందించారు. వసతి గృహంలో చదువుకుంటూ, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో చక్కటి ఫలితాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా గంగోత్రిని గిరిజన సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ ఇందిరా అభినందించారు.

మంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న గంగోత్రి

కిశోర వికాసంపై బాలికలకు శిక్షణ

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని కొత్తపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం-8లో బుధవారం కిశోర వికాసంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.చంద్రమ్మ కిశోర బాలికలకు రుతిస్రావం, పరిశుభ్రత, శరీరక పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలు, కౌమర దశలు, రక్తహీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఎప్పటికప్పుడు బాలికలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌డబ్ల్యూఎస్ వై.అరుణ, జిఎం ఎస్‌కె, ఎఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న షారూక్ షిబ్లి

బాధిత కుటుంబానికి నేతల పరామర్శ

ప్రజాశక్తి - నిడదవోలు

ఇటీవల హత్యకు గురియైన వంట మాస్టర్ షేక్ వల్లి భాషా కుటుబాన్ని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఛైర్మన్ మహమ్మద్ ఫారూఖ్ షిబ్లి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ పర్యటనలో ముస్లిం మైనార్టీ పెద్దలు, టిడిపి సీనియర్ నాయకులు వాకలపూడి వెంకటరత్నం, షేక్ షరీఫ్ లాల్ బహుదూర్ బాబు, అబ్దుల్ సత్తార్, పర్వేజ్, షేక్ షానూరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి జయంతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల వాసవి మాత ఆలయంలో బుధవారం వాసవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు, గ్రామ అధ్యక్షులు యండపల్లి శేఖర్, యువజన సంఘం నాయకులు అనంతం సాయి, కంకిపాటి వినయ్, అప్పన శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌పై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా కమ్యూనికేషన్స్ స్కిల్స్, మైండ్ గేమ్స్‌పై విద్యార్థులకు డిఆర్‌డిఎ సిబ్బంది ఎం.సత్య బాల బుధవారం శిక్షణ ఇచ్చారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుడు బి.సూర్యనారాయణ స్టూడెంట్ గుడ్ హ్యాండ్ రైటింగ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు 63 మంది పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న కలెక్టర్

శృంగార వల్లభుని దర్శించుకున్న కలెక్టర్

ప్రజాశక్తి - పెద్దాపురం

జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ షగిలి బుధవారం మండలంలోని తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దళిత కాలనీలో నిల్వ ఉన్న వర్షపు నీరు

డ్రెయినేజీ కోసం దళిత కాలనీ వాసుల వినతి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కొత్తపల్లికి చెందిన దళితపేటలో వర్షపు నీరు పోయేందుకు మార్గం లేక కాలనీ వాసులు బాధ పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి నీరు పోయేందుకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై ఉండిపోతోందని కాలనీవాసులు వాపోతున్నారు. వాతావరణ మార్పులతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరిడమ్మను దర్శించుకున్న డిఎస్‌పి

ప్రజాశక్తి - పెద్దాపురం

డిఎస్‌పి శ్రీహరి రాజు కుటుంబ సమేతంగా బుధవారం మరిడమ్మ అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ ఆసాదులు, వేద పండితులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మరిడమ్మ ఆలయం వద్ద బుధవారం మజ్జిగ చలివేంద్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆసాదులు రాయి నాని, రామచంద్ర ప్రసాద్, వేద పండితులు ఐవి.ప్రసాద్ శర్మ, ఎన్‌వి.అవధాని, శంకర్, సిబ్బంది ఎస్.రమణ, వరహాలు, శివ పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌కెకు తాళం వేసి రైతుల నిరసన

ప్రజాశక్తి - సామర్లకోట

వాతావరణం ఒకవైపు ఇబ్బందులు పెడుతుంటే మరొకవైపు బ్యాంకు గ్యారంటీలు టార్గెట్లు లేవంటూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయని రైతు సేవా కేంద్రాలు ఎందుకని సిబ్బంది బయటకు వెళ్తే తాళాలు వేసేస్తామని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామర్లకోట ఎంపిడిఒ కార్యాలయం వెనకున్న రైతు సేవా కేంద్రాన్ని భీమవరం ప్రాంతానికి చెందిన పలువురు రైతులు బుధవారం ముట్టడించారు. ధాన్యం ఎందుకు కొనుగోలు చేయడం లేదంటూ సిబ్బందిని నిలదీశారు. బ్యాంకు గ్యారంటీ లేవని, టార్గెట్ లేవని చెబుతున్నారని అటువంటప్పుడు రైతు సేవ కేంద్రంలో మీకు పనేముందని బయటికి రండి అంటూ పిలిచి సిబ్బంది బయటకు రాగా భీమవరం రైతులు రైతు సేవా కేంద్రానికి తాళం వేశారు. అనంతరం పక్కనే ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద రైతుల నిరసన వ్యక్తం చేసి ఎఒ కార్యాలయానికి కూడా తాళం పెట్టి సిబ్బంది వెళ్లిపోవాలని నినాదాలు చేశారు. కార్యాలయంలో ఉన్న ఎఒ సత్య వచ్చి రైతులకు ధాన్యం కొనుగోలు చేసే విధంగా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ తదితర ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఈ నిరసనలో రైతులు చెక్కపల్లి వీరబాబు శెట్టిబత్తుల ధర్మరాజు గూడూరు రాజు ఉన్నారుఱ.

సామర్లకోట రైతు సేవా కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న భీమవరం రైతులు

20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పోర్టు కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణలు పోర్టు డిసిఎల్ సుబ్రహ్మణ్యంకు సమ్మె నోటీసు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 20న పోర్టులో ఏ కార్యకలాపాలూ నిర్వహించవద్దని కోరారు. కార్మికులు ఉద్యోగులు స్వచ్ఛందంగా వచ్చి సమ్మె ప్రదర్శనలో పాల్గొనాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు కార్మిక చట్టాలు మార్పు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్స్ను తీసుకుని వస్తోందని, ఇది ఎంత మాత్రం సహించేది లేదన్నారు. మే 20న సమ్మెను జయప్రదం చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం మెడలు వంచి కార్మిక చట్టాలను అమలు చేయించుకుందామన్నారు. రాష్ట్రంలో 14 ఏళ్ల నుంచి కనీస వేతనాల సవరణ చేయకుండా 14 ఏళ్ల క్రితం ధరల ప్రకారం ఉన్న కనీస వేతనాలే నేటికీ అమలవుతున్నాయన్నారు. పెట్టుబడిదారుల లాభాల కోసమే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ను తీసుకుని వచ్చిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఒకటి ఒకటిగా ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటూ పోతున్నారని దీనివల్ల దేశం ఆర్థిక పరిస్థితి మరింత దుర్భరతలోకి నెట్టబడుతుందన్నారు. పోర్టులో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్ సౌకర్యాలు కచ్చితంగా అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సీపోర్టు, యాంకరేజ్ పోర్ట్, పతంజలి వంటి వాటికి కూడా సమ్మె నోటీసులు అందించారు.

సమ్మె నోటీసును అందజేస్తున్న సిఐటియు నాయకులు

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో బిసి, ఇడబ్ల్యుఎస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు 90 రోజుల పాటు కుట్టు శిక్షణ ఇచ్చి ఒక్కొక్కరికీ రూ.25 వేల విలువైన కుట్టు మిషన్లు ఆమె అందజేశారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వివిధ పనిముట్లు, యంత్ర సామగ్రిని, భూ సార ఆరోగ్య కార్డులను అందజేశారు. మండలంలోని రమణయ్యపేటలో చేతి పంపుల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను రెండు నెలలుగా అనారోగ్యంతో ఉన్న కూటమి శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులను కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, వైస్ ఎంపిపి చిక్కాల రాజేశ్వరి జనసేన నేత మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) టిడిపి నాయకులు సూతి బూరయ్య, ఎస్ జీ వి సుబ్బరాజు, బుద్ద సూర్య ప్రకాష్, పసల సూరిబాబు, కొప్పుల బాబ్జి, మైరాల కనకారావు, ఎంపిడిఒ కెవి.సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి బి.జ్యోతి, కూటమి నాయకులు ఉన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీలో పాల్గొన్న ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ

వల్లభ స్వామి ఆలయ భూమి కౌలుకు వేలం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయానికి సంబంధించిన 4.22 ఎకరాల భూమి కౌలుకు మూడేళ్లకు వేలంపాట నిర్వహించగా ఏడాదికి రూ.1,47,000కు పాట ఖరారయిందని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. గతం కంటే ఇప్పుడు ఏడాదికి రూ.79 వేలు పెరిగిందన్నారు. సోమేశ్వర స్వామి దేవస్థానం కు సంబంధించి 4.22 ఎకరాల భూమికి కౌలు వేలంపాట నిర్వహించగా రూ.2,18,000 కు పాట ఖరారయిందన్నారు. గతం కంటే ఈ ఏడాది రూ 1,24,000 అతనంగా ఆదాయం సమకూరిందన్నారు. కాండ్రకోట నూకాలమ్మ దేవస్థానం ఇఒ ఆర్.సౌజన్య పర్యవేక్షణలో ఈ వేలం పాటలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కౌలు వేలంపాట నిర్వహిస్తున్న ఇఒలు సౌజన్య, శ్రీనివాసరావు

నూతన రైస్ కార్డుల నమోదు ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో నూతన రైస్ కార్డుల నమోదుతో పాటు రైస్ కార్డులకు సంబంధించి మరో 6 సేవలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా బుధవారం నుంచి ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నూతన రైస్ కార్డుల కోసం ఇప్పటి వరకూ అందిన దరఖాస్తులను, కొత్తగా పెట్టుకునే దరఖాస్తులను సచివాలయాలలో ఎపి సేవా పోర్టల్ ఫారం ద్వారా నమోదు చేసేందుకు మండల, సచివాలయ సిబ్బందిని సంసిద్ధం చేశామని ఆయన తెలిపారు. నూతన రైస్ కార్డుల నమోదుతో పాటు రైస్ కార్డుల విభజన, రైస్ కార్డులలో సభ్యులను చేర్చడం, సభ్యుల తొలగింపు, రైస్ కార్డు సరెండర్ చేయడం, కార్డులో చిరునామా మార్పు, తప్పుగా నమోదైన రైస్ కార్డు ఆధార్ సీడింగ్ సవరణ సేవల కోసం కూడా ప్రజలు సచివాలయాలను సంప్రదించ వచ్చునని తెలిపారు. రైస్ కార్డులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఈ సేవలను జిల్లాలో అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

అభివృద్ధి చూడలేకే అసత్య ఆరోపణలు

ప్రజాశక్తి-కాజులూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక కొంతమంది బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బిసి సెల్ కో ఆర్డినేటర్ మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ (పెద్ద), మండల బిసి సెల్ అధ్యక్షుడు వల్లు అర్జునరావు, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి వనుం వీరబ్రహ్మం, బిసి నాయకులు కోట తాత అబ్బాయిలు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది బిసి సంఘం పేరు చెప్పుకునే నేతలు కావాలనే కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఒక ప్రకటనలో ఖండించారు. కూటమి ప్రభుత్వంలో బిసిలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసి ఆదరించారని, ఆ ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వాస్తవాలు తెలియకుండా అసత్య ఆరోపణలు చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మహిళల కోసం దేశంలోనే ప్రథమంగా డ్వాక్రా సంఘాలు ఏర్పాటు, ఆదరణ పథకం, ఉచిత గ్యాస్ పథకంతో పాటు, బిసిల సంక్షేమానికి వేలాది రూ.కోట్ల బడ్జెట్లో కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

యానాంలోని డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వివిధ కోర్సుల్లో 2025-26 ప్రవేశానికి గాను దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి తెలిపారు. బిఎ ఎకనామిక్స్, బి.కామ్ జనరల్, బిఎస్‌సి మ్యాథ్స్, బిఎస్‌సి ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, జువాలజీ, బోటనీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి కళాశాల అన్ని పని దినముల్లో దరఖాస్తులు అందించనున్నట్లు తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 30లోగా అందజేయాలని కోరారు.

దయనీయంగా రైతుల పరిస్థితి

ప్రజాశక్తి - కాజులూరు

అకాల వర్షానికి కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అప్పటివరకు తీవ్ర ఎండలతో ఉన్న వాతావరణం ఒక్కసారిగా వర్షం రూపంలో భారీ వర్షం కురవడంతో రైతులు పండించిన ధాన్యం కళ్ళ ఎదుటే తడిసి ముద్దయింది. ఒక్కొక్క రైతు మూడు నుంచి ఆరు ఎకరాలు సేద్యం చేయడంతో సుమారు 200 నుంచి 300 బస్తాల ధాన్యాన్ని ఆరబెట్టారు. ఈ నేపథ్యంలో వచ్చిన అకాలవర్షం కళ్ళ ఎదుటే ధాన్యాన్ని ముద్దచేసింది. రబీలో అధిక శాతం యంత్రాల సాయంతో కోతలకు కోయడంతో మూడు నుంచి నాలుగు రోజులు ఆరబెడితే

తడిసిన ధాన్యాన్ని ఒడ్డుకు చేరుస్తున్న రైతులు

గాని పూర్తిస్థాయిలో ఆరే పరిస్థితి లేదు. ఇప్పటివరకు దళారులు కేవలం రూ.1500 నుంచి రూ.1600లకు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ధాన్యం తడిచిపోవడంతో గ్రామాల్లో కౌలు రైతులు పరిస్థితి దయానీయంగా మారింది. తడిసిన ధాన్యాన్ని దళారులు రూ.1200 నుంచి రూ.1400 వరకూ మాత్రమే చెల్లిస్తామని చెప్పడంతో రైతుల్లో ఎటు పాలిపోనీ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సవాలక్ష ఆంక్షల కారణంగా ప్రస్తుతం రైతులు దక్కినకాడికే దక్కుబడి అన్న రీతిలో ధాన్యాన్ని అమ్మకం చేసేందుకు సిద్ధ పడుతున్నారు. రైతులను ఆదుకునేలా ఆంక్షలను సడలించాలని రైతులు కోరుతున్నారు.

3 వేల టన్నుల కొనుగోలు

రైతు సేవ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 3 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. మండలంలో 50 వేల టన్నులు వరకు పంట దిగుబడి వచ్చింది. ఇప్పటి వరకూ బహిరంగ మార్కెట్లో 20 వేల టన్నులు వరకూ విక్రయాలు జరిగాయి. మండలంలో రైతుల వద్ద ఇంకా 30 వేల టన్నుల ధాన్యం ఉంది. బ్యాంకు గ్యారంటీ లేకపోవడంతో రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు.

వి.అశోక్ , మండల వ్యవసాయ అధికారి కాజులూరు

తక్కువ ధరకే అడుగుతున్నారు

మూడు ఎకరాల సాగు చేశాను. 150 బస్తాల వరకూ పంట పండింది. అకాల వర్షంతో ధాన్యం అంతా తడిసిపోయింది. ఆ ధాన్యాన్ని ఆరబెట్టేందుకు చాలా సమయం పడుతోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఆంక్షల వల్ల ఇబ్బందులు పడుతున్నాము. దళారులకు అమ్మకం చేద్దామంటే తక్కువ ధరకు అడుగుతున్నారు. నేడు దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు.

-చోడి సత్యనారాయణ కౌలు రైతు పల్లిపాలెం,

అన్నదానంలో పాల్గొన్న గర్భిణులు

గర్భిణులకు పోషకాహారం అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బుధవారం వివిధ వైద్య సేవలు, వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులకు మన పెద్దాపురం ఫేస్‌బుక్ బృందం నిర్వహిస్తున్న మాతృత్వం కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం వాస్తవ్యులైన కరుటూరి నరేన్ చౌదరి, కరుటూరి రేష్మశ్రీ సాయి దంపతుల సాయంతో 150 మంది గర్భిణులకు 15 రకాల వంటకాలతో ఈ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గీతా విహార్ - సేవా పరివార్ వ్యవస్థాపకులు డాక్టర్ గ్రంధి గీతామణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుత వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రికి వచ్చిన వారికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరి కల్యాణ్ భరద్వాజ్, అనంతలక్ష్మి, సూర్యప్రభ, పాలడుగుల ఆంజనేయులు, పి.అన్నపూర్ణాదేవి, మాధవీలత, అనంతలక్ష్మి, సూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన 'ముదునూరి'

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్.జగన్‌ను నర్సాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు బుధవారం తాడేపల్లిలో కలిశారు. నరసాపురం పార్లమెంట్ పరిశీలకునిగా నియమితులైన సందర్భంగా వైయస్ జగన్‌ను ఆయన కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెఉలిపారు.

ఖేలో ఇండియా రిఫరీగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కిర్లంపూడి

బీహార్ రాష్ట్రం గయలో ఈ నేల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకూ జరుగుతున్న ఖేలో యూత్ గేమ్స్ మన రిఫరీగా కిర్లంపూడికి చెందిన కర్రి శ్రీనివాసరావు నియమితులయ్యారు. జనవరిలో జరిగిన ఖోఖో ప్రపంచ కప్‌లో చీఫ్ రిఫరిగా సేవలందించిన ఆయన ఉత్తమ అవార్డు అందుకున్నారు. గతంలో మన దేశం తరపున కెప్టెన్‌గా వ్యవహరించి బంగారు పతకం సాధించడంలో ముఖ్యభూమి పోషించారు. ఆయన ప్రస్తుతం ఇండియన్ రైల్వేస్‌లో ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తున్నారు. ఈ సందరర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

స్పోకెన్ ఇంగ్లిష్‌పై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, సైన్స్, తెలుగు నామవాచకం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో పుస్తక పఠనం, కథలపై అవగాహన కల్పించారు.

విజ్ఞానం వికాసం లక్ష్యంగా వేసవి శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి శిబిరం బాలలకు విజ్ఞానం, వినోదం, వికాసం లక్ష్యంగా నిర్వహించటం అభినందనీయమని పలువురు అన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించే వేసవి శిబిరాన్ని ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు, నక్షత్ర డెంటల్ ఆసుపత్రి డాక్టర్ శిరీష ప్రారంభించారు. అనంతరం చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఏటా శిబిరాన్ని నిర్వహిస్తున్న వారిని అభినందించారు. యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ప్రభాకర వర్మ, సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి డాక్టర్ జ్యోష్యుల కృష్ణబాబు మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా విద్యార్థులు అనేక అంశాలను తెలుసుకుంటారన్నారు. పిసిసి కార్యదర్శి రొంగల అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరంలో ప్రతిరోజూ సైన్స్ ప్రయోగాలు మ్యాజిక్, కరాటే, కర్రసాము, క్రాఫ్ట్, డ్రాయింగ్ వంటి వివిధ

శిబిరంలో ప్రసంగిస్తున్న ముప్పన వీర్రాజు

అంశాలపై విద్యార్థులకు బోధిస్తారన్నారు. ఈ సభలో రిటైర్డ్ తహశీల్దారు వెంకటేశ్వరరావు మండల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్డి నరేష్, దేవత రాజేష్ కుమార్, రవివర్మ, బేబీ రత్నం, ఎంఎస్‌సి.మూర్తి, టి.వెంకటేశ్వరరావు, కూనిరెడ్డి రవికుమార్, అమృత, మణికంఠ, పవన్, సాయి, హర్ష డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, డి.సత్యనారాయణ, మహపాతిన రాంబాబు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి తదితరులు

అల్లూరి సీతారామరాజుకు నివాళి

ప్రజాశక్తి - యానాం

అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఫెర్రీ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్.మునిస్వామి, పిడబ్ల్యుడి ఇఇ చంద్ర శేఖరన్, సిఐ అడలరసన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పునీత్ కుమార్, నూకురాజు, దేవదానం రాజు, యర్రా సుబ్బారాయుడు, కాళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ పరిస్థితులపై మాక్ డ్రిల్‌తో అవగాహన

భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రికత్తల నేపథ్యంలో యుద్ధ పరిస్థితుల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం పలుచోట్ల మాక డ్రిల్ నిర్వహించారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

సామర్లకోట మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారుల ఆధ్వర్యంలో గడియారం స్తంభం సెంటర్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. తహశీల్దారు కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గంగరావు, పాల్గొన్నారు.

కరప ఎంపిడిఒ ఎం.అనుపమ, తహశీల్దారు నందిపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్, డిటి దుర్గాప్రసాద్, ఇఒపిఆర్‌డి సలాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో పోలీస్, నగర పంచాయతీ అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణ మాట్లాడారు.

పెద్దాపురం స్థానిక మున్సిపల్ సెంటర్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీరమణి, తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి పాల్గొన్నారు.

పిఠాపురం ఉప్పాడ బస్‌స్టాండ్ సెంటర్ వద్ద వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు, తహశీల్దారు పి.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సామర్లకోటలో..

ఏలేశ్వరంలో..

పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయనకు పలువురు ఘనంగా నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ స్వాతంత్ర పోరాటంలో మన్యం ప్రాంతంలోని గిరిజనుల సమీకరించుకొని బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన గొప్ప పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. కాకినాడ కలెక్టరేట్‌లో పాడా పీడీ చైత్ర వర్షిణి ఇతర శాఖల అధికారులతో కలిసి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసరావు, సెట్రాజ్ సిఇఒ మల్లికార్జునరావు, కలెక్టరేట్ ఎఒ రామ్మోహన్ రావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం స్థానిక పాక బస్టాండ్ సెంటర్లోని అల్లూరి సీతారామరాజు పార్క్‌లో ఉన్న అల్లూరి విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, కూనిరెడ్డి అప్పన్న, చల్లా విశ్వనాథం, దారపు రెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తాటిపర్తి, చంద్రమాంపల్లి గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేదారి నాగు, మంతెన సత్తిబాబు, రామిశెట్టి సుబ్రమణ్యం, మాగాపు నాగు పాల్గొన్నారు. విజయ్ దుర్గ గూడ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ముమ్మన నాగరాజు, లక్కరాజు నూకరాజు, సాయి, విజయ్, చౌదరి, ప్రకాష్ పాల్గొన్నారు. రైతు కూలీ సంఘం, ఎఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మండలంలో నానూరులో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి.రమేష్, కుంచే అంజిబాబు పాల్గొన్నారు.

ఏలేశ్వరం వైఆర్‌పి క్వార్టర్స్ వద్ద, మండలంలోని భద్రవరంలోని అల్లూరి విగ్రహాలకు సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు టి.పెంటయ్య, జి.ఉప్మాకరావు, జె.అప్పలరాజు, బి.నాగభూషణం, పి.వెంకటలక్ష్మి, ఆర్.వెంకటలక్ష్మి, కె.సుశీల పాల్గొన్నారు.

సామర్లకోట బల్ల మార్కెట్ సెంటర్‌లో డివైఎఫ్ఐ పట్టణ ఆధ్వర్యంలో అల్లూరికి ఘన నివాళు లర్పించారు. డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు సైపరెడ్డి యువరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి దేశం కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంపై పోరాడి కేవలం 27 ఏళ్ల వయసులో ప్రాణ త్యాగం చేసారని, గిరిజనులు కోసం జీవితం వెచ్చించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణం గోవిందరాజ్, బాలం శ్రీనివాస్, కరణం ఏడుకొండలు, తుంపాల శ్రీనివాస్, బాలం సత్తిబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

కరప ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం.అనుపమ ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. నక్కా సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్లో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి శ్రీలక్ష్మి సత్తిబాబు, జనసేన నాయకుడు భోగిరెడ్డి గంగాధర్‌ఎం, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, దేవ వెంకన్న, విశ్వనాథం, చోడపునీడి త్రిమూర్తులు, సింగినీడి సత్యనారాయణ పాల్గొన్నారు.

సామర్లకోటలో అల్లూరికి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు తదితరులు

పిఠాపురం సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణా తరగతులలో భాగంగా స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలోని చెలికాని భావన రావు సభా సదన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అల్లూరి సీతారామరాజుకు, రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఘనంగా నివాళు లు అర్పించారు. భాష్యం హైస్కూల్ ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోతుల శ్రీనివాసు, చిన్నారి సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపలో..

పెద్దాపురంలో..

ఏలేశ్వరంలో..

అమలాపురంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జగ్గి రెడ్డి, నాయకులు

రైతులకు అండగా వైసిపి రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోయి, ఆర్థికంగా చితికిపోయిన రైతులను ఆదుకోవడంలో కూటమి సర్కార్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం లేదన్నారు. కళ్లాల్లో ధాన్యం తడిసిపోయి రైతులు అల్లాడిపోతున్నా కూడా ఈ ప్రభుత్వం ధాన్యం కొనాలనే కనీస ప్రయత్నం మొదలు పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా, మేల్కొల్పడానికే అమలాపురంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించినట్లు నాయకులు పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు కేవలం మాటల్లోనే ముందున్నారని, చేతల్లో ఆయన పనితనం కనిపించడం లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం 10778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, విత్తనం నుండి పంట కొనుగోలు వరకూ ప్రతీ విషయంలో అండగా నిలిచిందన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రస్తు ప్రభుత్వమే ఆదుకోవాలని, ప్రభుత్వం పట్టించుకోకపోతే రైతుల తరపున వైసిపి ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, ఆయా నియోజ కవర్గ ఇన్‌ఛార్జిలు ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ వర్కర్స్ సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపాలిటీ ఇంజినీరింగ్ వర్కర్స్ బుధవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. పని చేస్తున్న ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞాపనలు చేసినప్పటికీ సమస్యలను పరిష్కరించకపోవడంతో ఎపి మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. తమ సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి ఇనుమర్తి శ్రీనివాస అయ్యప్ప స్వామి, సుంకర సత్తిరాజు, నామా సూర్య ప్రకాశరావు, పూల ప్రశాంత్, మహపాతిన పాపారావు, వాకాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ వర్కర్స్

శిక్షణా శిబిరంలో అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి- పెద్దాపురం

అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక మహారాణి కళాశాలలో బుధవారం అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. స్థానిక మహారాణి కళాశాలలో కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ శిక్షణా శిబిరంలో భాగంగా ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిక్షణా శిబిరం పర్యవేక్షిస్తున్న అథ్లెటిక్స్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా బాల బాలికలకు అండర్-12, అండర్-14, అండర్-16 విభాగాలుగా 100 రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలు నిర్వహించామన్నారు. విజేతలకు జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ బి.శ్రీనివాస్ కుమార్, హరీష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలాటం హరీష్ విజేతలకు బహుమతులు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో టి.రాజు, కె.కృష్ణ, రఘు, జేమ్స్, జె.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన సభ్యులు

మహిళాభివృద్ధికి ప్రాధాన్యత

ప్రజాశక్తి - సామర్లకోట

మహిళా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. పనసపాడులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులను బుధవారం ఆయన కుడా చైర్మన్ తుమ్మల రామస్వామితో కలిసి ప్రారంభించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ చినరాజప్ప మహిళలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కాదా హిమామహేశ్వరి, పనసపాడు గ్రామ సర్పంచ్ చీకట్ల వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు తోటకూర శ్రీనివాసు, జనసేన నాయకులు రాఘవ, లక్ష్మణ్, డైరెక్టర్ పెంకే వెంకటేష్ బాబు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫోరెన్సిక్ సైన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమం ఎస్‌పి డి.నరసింహకిశోర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మంగళగిరి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చెందిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్‌పి మురళీకృష్ణ, ఎవి.సుబ్బరాజు ఎల్. అర్జున్ మాట్లాడారు. నేటి ఆధునిక సాంకేతిక యుగంలో నేరస్తుల దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి కొత్త కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్నారని అన్నారు. అటువంటి వారిని సమర్థవంతంగా పట్టుకోవాలంటే, పోలీసు అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో హత్యలు, అత్యాచారాలు, అనుమానాస్పద మరణాలు, రోడ్డు ప్రమాదాలు వంటి ముఖ్యమైన కేసుల దర్యాప్తులో భౌతిక ఆధారాల సేకరణ, వాటిని ప్రాసెస్ చేసే విధానంపై దర్యాప్తు అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అంశాలపై వివరించారు. నేర స్థలంలో లభించిన వివిధ రకాల భౌతిక సాక్ష్యాధారాలను ఎలా ప్యాకింగ్ చేయాలి, ఏ వస్తువులను ఏ విధంగా భద్రపరచాలి అనే విషయాలపై అధికారులు నిపుణుల నుంచి విలువైన సలహాలు, సూచనలు పొందారు. ఈ సమావేశంలో డిఎస్‌పి(ఎస్‌బి) బి.రామకృష్ణ, సిఐలు ఎ.శ్రీనివాసరావు, పవన్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్‌పి మురళీకృష్ణ

ఆదివాసీలపై హత్యాకాండను నిలిపేయాలి

ప్రజాశక్తి - గోపాలపురం

కగార్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసులపైన కొనసాగుతున్న హత్యాకాండను నిలిపివేయాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పోరండ్ల శ్రీనివాసు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దొండపూడిలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చిన్న వయసులోనే సమాజం మార్పు కోసం ఆలోచించారని అన్నారు. భారతదేశాన్ని విముక్తి చేయాలని సాయుధ పోరాట పందాలు ఎన్నుకొని బ్రిటిష్ పాలకులపై ప్రజా యుద్ధాన్ని ప్రకటించారని అన్నారు. అల్లూరి స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుసం లత, పివైఎల్ నాయకులు జంగాల సుబ్బారావు, ఎఐకెఎంఎస్ నాయకులు జంగాల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి - దేవరపల్లి

వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా 3వ రోజు స్వామి వారికి కుంభా రాధన, నిత్యహోమం నిర్వహించారు. బుధవారం స్థానిక భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చీరసారె పసుపు కుంకుమలతో పుట్టింటి సారె ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కల్యూరి హనుమంతరావు, మామిడి రమణ, సిరిశెట్టి ఈశ్వరావు, వానపల్లి సత్యనారాయణ, కె.సత్యనారాయణ, పద్మశాలి సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆరుగురికి గ్రేడ్-5 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - కడియం

మండలంలో ఆరుగురు సచివాలయ గ్రేడ్-6 కార్యదర్శులకు గ్రేడ్-5 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి లభించింది. మురమండ-1 సచివాలయ నుంచి మద్ది కాశీవిశ్వనాథ్, కడియపులంక -1, 2, 3 సచివాలయాల నుంచి దూడల రాఘవ, ఆకుల జగదీష్, గూడాల సుబ్రహ్మణ్యం, వేమగిరి సచివాలయం 1 నుంచి కె.ప్రతాప్‌రాజు, దుళ్ల సచివాలయం 2 నుంచి చింతా యమున ఉద్యోగోన్నతి లభించింది. ఉద్యోగోన్నతి పొందిన వారిని ఎంపిడిఒ కె.రమేష్, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయ ఎఒ సుబ్బారావు, సీనియర్ అసిస్టెంట్ దాస్ అభినందించారు.

ఆరోపణలు నిరూపించాలి : మాజీ ఎంపీ భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గౌతమీ సూపర్ బజార్ స్థలం విషయంలో తనపై చేసిన ఆరోపణలను నిరూపించి చిత్తశుద్ధిని చాటుకోవాలని మాజీ ఎంపి మార్గాని భరత్‌రామ్ సవాల్ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పశువుల ఆసుపత్రి ఎదురుగా గల గౌతమి సూపర్ బజార్‌కి సంబంధించిన స్థలంలో నిర్మిస్తున్న భవంతి వద్ద వైసిపి శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమీ సూపర్ బజార్ స్థలాన్ని పాడుకున్న వారు తనకు ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణలు చేసిన ప్రస్తుత ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి వాసు కాంట్రాక్టర్ సమక్షంలో నిజాన్ని నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఖరీదైన ప్రభుత్వ ఆస్తిని స్వాహా చేస్తుంటే ఎంఎల్‌ఎగా ఏం చేస్తున్నావని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధిగా ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించాల్సిన బాధ్యత లేదా అని నిలదీశారు.

ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎంపి భరత్

పశువుల క్రూరత్వ నివారణ కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జంతువుల పట్ల క్రూరత్వాన్ని నివారించేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు డిఆర్‌ఒ సీతారామమూర్తి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌ఒ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జంతువుల పట్ల క్రూరత్వ నివారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ జంతువుల పట్ల క్రూరత్వ నివారణ జిల్లా కమిటీ అధ్యక్షులుగా కలెక్టర్ వ్యవహరిస్తారని తెలిపారు. ఉపాధ్యక్షులుగా జడ్‌పి సిఇఒ, ఎస్‌పిలు ఉంటారని తెలిపారు. ఈ కమిటీకి నాన్ అఫీషియల్ వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీగా పశు సంవర్ధక శాఖ జెడి దినేష్ వైష్ణవ్ ఉంటారన్నారు. కమిటీ సభ్యులుగా మరో 12 మంది ఉంటారని తెలిపారు. పశువుల శాలకు కోరుకొండ మండలం కణుపూరు గ్రామంలో 5 ఎకరాలను సర్వే చేయడం జరిగిందని, జిల్లాకు దగ్గరలో 2, 5, 10 కిలోమీటర్ల పరిధిలో పశువుల శాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ సీతారామమూర్తి

భాస్కర్ నగర్ భూ వివాదంపై సమగ్ర నివేదిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని భాస్కర్ నగర్ సొసైటీ స్థలాల వివాదంపై సమగ్ర నివేదికను త్వరలో కలెక్టర్‌కు అందచేస్తామని నగర కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. బుధవారం భాస్కర్ నగర్ సొసైటీ స్థలాల వివాదంపై డిస్ట్రిక్ రిజిస్ట్రార్, రెవెన్యూ, పోలీస్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కూడిన విచారణ కమిటీ భాస్కర్ నగర్‌లో పర్యటించి సంబంధిత రికార్డులు తనిఖీ చేశారు. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఓ బృందంగా ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మిగిలిపోయిన 24 భవంతులు, 26 స్థలాలకు సంబంధించి డాక్యుమెంట్లు కలెక్ట్ చేస్తున్నారని కమిషనర్ వెల్లడించారు. వీలైనంత త్వరగా దీనిపై సమగ్ర నివేదిక తయారుచేసి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. పుష్కరాల నేపథ్యంలో ప్రధాన రహదారులలో ఎక్కడా ఆక్రమణలు లేకుండా తొలగిస్తూ ముందుకు వెళుతున్నట్లు కమిషనర్ తెలిపారు.

భాస్కర్ నగర్‌లో విచారణ చేస్తున్న కమిషనర్

ఎస్ మార్కిటెక్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ప్రారంభం

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరంలో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఎస్ మార్కిటెక్ గ్లోబల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్.ను పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు.ఈ కంపెనీ స్థానిక యువతకు అనేక ఉద్యోగావకాశాలను కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్, డిజిటల్ మార్కెటింగ్, ట్రైనింగ్ వంటి విభాగాలలో విస్తరించనుందన్నారు. విద్యతో పాటు ప్రతిభను నమ్మే యువతకు ఇది ఒక నూతన వేదికగా నిలవనుందని ఎంఎల్‌ఎ పేర్కొన్నారు. రూరల్ టాలెంట్‌ను గుర్తించి, వారికి ప్రపంచస్థాయి టెక్నాలజీ అనుభవాన్ని అందించే దుకు ఈ సంస్థ కట్టుబడి ఉందని 'మన ప్రాంత యువత పట్టుదలతో ముందుకెళ్లాలని అన్నారు. తమ లక్ష్యాలను సాకారం చేసుకోవాలని కోరారు ఎస్ మార్కిటెక్ సంస్థ ద్వారా యువత తమ కెరీర్‌ను స్టార్ట్ చేయడానికి, నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి ఇదొక గొప్ప అవకాశమని సంస్థ నిపుణులు అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్రమత్తంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పొంచివున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రజల భాగస్వామ్యంతో చమురు సంస్థలు మాక్ డ్రిల్ నిర్వహించి అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఒఎన్‌జిసి వేదాంత, గెయిల్ పైప్‌లైన్లు, భద్రత, రక్షణ చర్యలకు సంబంధించిన మాక్‌డ్రిల్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మాక్ డ్రిల్ నిర్వహిస్తూ అప్రమత్తంగా వైమానిక దాడులు బాంబు బెదిరింపులు ఎదుర్కొనే దిశగా అత్యవసర సేవలను సిద్ధం చేయడానికి నిర్వహించే అభ్యాస వ్యాయామం మాక్ డ్రిల్ అని అన్నారు ప్రజలకు అవగాహన కల్పించడం అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి కృష్ణారావు, ఆర్‌డిఒలు పి.శ్రీకర్, కె.మాధవి, డి.అఖిల, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి మధుసూదన్‌రావు, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ పికెపి.ప్రసాద్,చమురు సంస్థల బేస్ కాంప్లెక్స్ ఇంజనీర్లు, సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు సంజీవయ్య

ప్రజాశక్తి - ముమ్మిడివరం

దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పని చేసిన దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమని ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వర రావు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సంజీవయ్య 39వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేశ్వరరావు తదితరులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్, సంజీవయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవయ్య పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కార్మికులు ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటివి ఏర్పాటు చేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. అంతే కాకుండా కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా రాజ్యాంగంలో పొందుపర్చిన కార్మికులకు బోనస్ చట్టాన్ని అమలు చేసి కార్మిక నేతగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాశి సింహాద్రి వర్మ, బాలకృష్ణ, దాసరి సత్యనారాయణ,శ్రీనివాస్, రేవు త్రిమూర్తులు, వాసు తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాలను మెరుగుపర్చేలా చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్రంలో ఏ జిల్లాలో చేపట్టని విధంగా వినూత్న రీతిలో ఉద్యోగులలో సామర్థ్యాలను పెంపొందించేందుకు క్విజ్‌లు నిర్వహిస్తామని జెసి టి.నిషాంతి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు రెవెన్యూ సర్వే ఉద్యోగులకు రౌండ్ టేబుల్ వారీగా మండ లానికి ఎనిమిది మంది చొప్పున ఎంపిక చేసిన ఉద్యోగులతో 22 టేబుళ్ళు ఏర్పాటు చేసి మూడు రౌండ్ల క్విజ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఉద్యో గుల నైపుణ్యాలను మెరుగు పరచడానికి క్విజ్‌లు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఉద్యోగులకు కెరీర్ వృద్ధికి మద్దతు నిలుస్తుందన్నారు. రెవెన్యూ సర్వే ఉద్యోగుల విధి నిర్వహణలో భాగంగా సమర్థ వంతంగా విధులు నిర్వహించేలా స్పష్టమైన అవగాహనను క్విజ్లు కల్పిస్తాయన్నారు. పోటీ తత్వాన్ని ప్రోత్సహించే దిశగా క్విజ్‌లు నిర్వహిస్తారని తెలిపారు. 22 టేబుళ్లకు ఒక్కొక్క రౌండ్లో 10 ప్రశ్నలు వేసి సమాధానాలు కోరారు. ఆ యొక్క టేబుల్ నుండి సరైన సమాధానం రాని పక్షంలో ఆడియన్ పోల్ ద్వారా సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, ఆర్‌డిఒలు పి.శ్రీకర్, కె.మాధవి, డి.అఖిల జిల్లా పౌర సరఫరా అధికారి ఏ ఉదయ్ భాస్కర్, ఏవో కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు అండగా మేము సైతం

ప్రజాశక్తి - ఆలమూరు

రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా కొత్తపేట మాజీ ఎంఎల్‌ఎ, వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో అమలాపురంలో చేపట్టిన రైతుకు అండగా కార్యక్రమానికి మేము సైతం అంటూ పార్టీ శ్రేణులు మద్దతు పలికారు. చెముడులంక, గుమ్మిలేరు గ్రామ సర్పంచ్‌లు తమ్మన శ్రీనివాస్, గుణ్ణం రాంబాబు గోపాలపురంలోని ఆయన నివాసంలో బుధవారం కలుసుకుని సంఘీభావం ప్రకటించారు. అనంతరం అమలాపురంలో చేపట్టే రైతుకు అండగా కార్యక్రమానికి వారు తరలి వెళ్లారు.

స్వర్ణకాంతుల వేదికపై సత్యదేవుని కళ్యాణం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ఈ ఏడాది దేవస్థానం ఇఒ సుబ్బారావు, చైర్మన్ ఐవి.రోహిత్ సలహాలతో సరికొత్త ఆలోచనతో నిర్వహించేందుకు నిర్ణయించారు. స్వర్ణకాంతులు కనబడే విధంగా తయారు చేసిన ప్రత్యేక వేదికపై స్వామి అమ్మ వార్లకు కళ్యాణం నిర్వహిస్తారు. భక్తులు తిలకించేందుకు వీలుగా కళ్లు మిరిమిట్లు కొలిపే విద్యుత్ కాంతులుతో ఈ వేదికను సిద్ధం చేశారు. ఈనెల 7వ తేదీ నుంచి 13 వరకు కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ కళ్యాణోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మ వార్లను వివిధ రకాల వెండి వాహనాలపై ఊరేగిస్తారు. వైశాఖ శుద్ధ ఏకాదశి 8వ తేదీ గురువారం రాత్రి స్వామి అమ్మ వార్లకు కళ్యాణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వారం రోజులు భక్తులకు వినోదాన్ని అందించే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిచేందుకు ఏర్పాట్లు చేశారు. అన్నమాచార్య కీర్తనలు, భరత నాట్యం, బుర్రకథ, హరికథ, పౌరాణిక నాటకాలు, తప్పిట గుళ్లు, కచేరీలు, కూచిపూడి నత్యాలు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను కల్పించేలా చర్యలు తీసుకున్నారు.

విద్యుత్ కాంతుల్లో సత్యదేవుని ఆలయం

ఆకర్షణీయంగా విద్యుత్ నామం

ప్రజాశక్తి- అన్నవరం

అన్నవరంలోని రత్నగిరిపై దేవస్థానం అధికారులు ఇటీవల ఏర్పాటు చేసిన శంకు చక్రాలతో కూడిన విద్యుత్ నామం భక్తులను ఆకర్షిస్తుంది. కొండపైన రెండు దశాబ్దాల క్రితం విద్యుత్ నామం ఒకటే ఏర్పాటు చేశారు. నాణ్యతా ప్రమాణాలు లోపించడమో, పర్యవేక్షణా లోపమో తెలియదుగాని కొద్దికాలంలోనే అది అటకెక్కింది. భక్తుల వినతుల నేపథ్యంలో అధికారులు దీనిపై దష్టి పెట్టారు. ఎత్తైన కొండపై అందరికీ కనిపించేలా శంకు చక్రాలతో కూడిన నామాలను ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వస్తూ ఆ నామాన్ని చూస్తుంటే హిస్టారికల్‌గా భక్తులకు కనిపిస్తుంది.

ఆలయ చైర్మన్‌కు తొలి శుభలేఖ అందజేత

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవుని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సత్యదేవుని పెండ్లి శు భలేఖ తొలిసారిగా ఆలయ సంప్రదాయంగా వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ రాజా ఐవి.రోహిత్‌కు అందించారు. ఆలయ ఇఒ వీర్ల సుబ్బారావు సమక్షంలో ఆలయ లాంఛనాలతో దేవస్థానం ప్రధాన అర్చకుడు కోట సుబ్బయ్య ఆధ్వర్యంలో అర్చకులు వారికి స్వామి వారి కల్యాణోత్సవ శుభలేఖను ఆయనకు ఇచ్చి కళ్యాణోత్సవాలకు ఆహ్వానించారు.

చైర్మన్‌కు శుభలేఖ అందిస్తున్న ఇఒ

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి వారి కళ్యాణోత్సవ ప్రత్యేక అనుబంధం

advt feature



కళ్యాణ వైభోగమే...

అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామి కళ్యాణోత్సవాలు ఈ నెల 7 నుంచి 13 వరకూ ఘనంగా జరుగనున్నాయి. కళ్యాణోత్సవాలతో రత్నగిరిపై పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకలను కనులవిందుగా నిర్వహించేందుకు ఆలయ ఇఒ, చైర్మన్ ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లూ చేశారు. విద్యుత్ దీపాలతో రత్నగిరి వెలుగులు విరజిమ్ముతోంది. బంగారు వర్ణ శోభితమైన కళ్యాణ వేదికలో ఈ కళ్యాణం జరుగనుంది.

ప్రజాశక్తి - అన్నవరం

రత్నగిరి వాసుడై, భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న సత్యనారాయణ స్వామివారి వార్షిక దివ్య కల్యాణోత్సవాలు విశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి బుధవారం అనగా 7 మే 2025 నంచి వైశాఖ బహుళ పాడ్యమి మంగళవారం 13 మే 2025 వరకూ జరుగనున్నాయి. కల్యాణోత్సవాల్లో భాగంగా వైశాఖ శుద్ధ ఏకాదశి 8 మే 2025 గురువారం రాత్రి 9.30 గంటలకు శ్రీ రత్నగిరిపై వార్షిక కళ్యాణవేదిక యందు కళ్యాణోత్సవం జరుగుతుంది. 7న అనివేటి మండపంలో సత్యనారాయణ స్వామి అనంతలక్ష్మి అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లికుమార్తెను చేస్తారు. పెండ్లి పెద్దలు క్షేత్ర పాలకులు శ్రీరామచంద్రమూర్తి సీతాదేవి దంపతుల సమక్ష్యాన వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవాలను నిర్వహించనున్నారు. అనంతరం వేద పండితుల చతుర్వేద స్వస్తి ఆశీర్వచనం గావించారు. ముత్తయిదువలు పసుపు దంచు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీనికి పలువరు మహిళలు పోటీపడుతుంటారు. ఇందులో పాల్గొనే వారికి తాంబూలాలు సమర్పిస్తారు. అలాగే భక్తులకు ప్రసాదం వితరణ చేస్తారు. అదేరోజు సాయంత్రం కొండపై గల కళామందిరంలో ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పెండ్లిపెద్దలైన సీతారాములను, వధూవరులైన స్వామి, అమ్మవార్లను వేర్వేరు ఆసనాలపై ఆశీనులను గావించి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేస్తారు. తరువాత చైర్మన్, ఇఒలతో పాటు పాలకమండలి సభ్యులు, పండితులు స్వామి, అమ్మవార్ల తరపున రెండు జట్లుగా విడిపోయి పెండ్లి కుమారుడు, పెండ్లికుమార్తె గుణ, గుణాలను, వంశ చరిత్రను వర్ణిస్తూ ఒకరిపై ఒకరు చమత్కారాలు, హాస్యోక్తులతో రక్తి కట్టించనున్నారు. 8వ తేదీ రాత్రి 9.30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. పలువురు ప్రముఖులు కూడా ఈ కల్యాణోత్సవానికి హాజరుకానున్నారు. కల్యాణాన్ని తిలకించే భక్తుల కోసం ఈ ఏడాది ప్రసాదంతో పాటు బూరి కూడా వేయనున్నారు. వేసవి నేపథ్యంలో మజ్జిగ, తాగునీరు, పిల్లలకు పాలను వితరణ చేయనున్నారు. 9న స్వామి, అమ్మవార్లను రావణబ్రహ్మ వాహనంపై ఆసీనులను చేసి గ్రామోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7గంటలకు అరుంధతీ నక్షత్ర దర్శనం ఉంటుంది. 10వ తేదీ మధ్యాహ్నం కొండపై అనివేటి మండపంలో క్షేత్రపాలకులు శ్రీసీతారాముల సమక్షంలో స్వామి, అమ్మవార్లకు సరస్వతీదేవి పూజ, మహదాశీర్వచనము, సంగీత సదస్యము, పండిత సత్కారము ఉంటుంది. సాయంత్రం పొన్నవాహన సేవలో భాగంగా స్వామి, అమ్మవార్లను పొన్న వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహిస్తారు. 11న వన విహారోత్సవాన్ని నిర్వహిస్తారు. స్వామి, అమ్మవార్లను వెండి రథంపై ఊరేగిస్తారు. 12న స్వామి, అమ్మవార్లకు పంపా సరోవరంలో చక్రస్నానం చేయిస్తారు. 13న శ్రీ పుష్పయాగములో భాగంగా స్వామి అమ్మవార్లను శేషపాన్పుపై ఉంచి సేవలందిస్తారు. ఈ ఆరు రోజులపాటు వివిధ వైదిక కార్యక్రమాలతో పాటూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాలు

'ప్రజాశక్తి'తో దేవస్థానం చైర్మన్ రాజా ఐ.వి.రోహిత్

ప్రజాశక్తి - అన్నవరం

ప్రతి ఏడాది నిర్వహించే సత్యదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు యాత్రికులందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిపించడానికి చైర్మన్ తనవంతు సహకారం అందిస్తున్నానని దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ రాజా ఐ.వి.రోహిత్ తెలిపారు. తన బంగ్లాలో ఈ ఉత్సవ ఏర్పాట్లపై ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. తాను చైర్మన్‌గా 2016లో బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఇది 10వ వార్షిక కళ్యాణోత్సవమని తెలిపారు. కళ్యాణ ఏర్పాట్లు, బాధ్యతలపై తగిన సలహాలు, సూచనలను ఇఒ, అధికారులతో నిర్వహించిన సమావేశంలో చేశామన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని యాత్రికులకు అనుగుణంగా సదుపాయాలు కల్పించడానికి అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాలకు అధికారులు అందించే ఏర్పాట్లపై తాను క్షేత్రపాలకుల్లో తిరిగి క్షుణ్ణంగా పరిశీలన జరిపానన్నారు. ఈ ఏడాది జరుగుతున్న ఉత్సవాల్లో కళ్యాణం రోజున వాతావరణ పరిస్థితిని బట్టి అధికారంగా నిర్వహించే వార్షిక కళ్యాణ వేదికతో పాటు ప్రత్యామ్నాయంగా నిత్య కళ్యాణ మండపం ఆవరణలో కళ్యాణ నిర్వహణకు వేదికను సిద్ధంగా ఉంచాలని తాను అధికారులకు సూచించినట్లు తెలిపారు.





ఉత్సాహంగా ఉలూకుల ఉత్సవం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవునికి కొండపైన బుధవారం నిర్వహించిన ఉలూకుల ఉత్సవంతో సత్యదేవుని దివ్య కళ్యాణోత్సవాలు ప్రారంభమయ్యాయి. అనివేటి మండపంలో వైశాఖ శుద్ధ దశమిని పురస్కరించుకొని స్వామి వారిని పెళ్లికొడుకుగా అమ్మవారిని పెళ్లి కుమార్తెగా అలంకరించారు. క్షేత్రపాలకులైన సీతారాముల వారిని పెళ్లి పెద్దలుగా ఉంచి దేవస్థానం చైర్మన్ రాజా ఐ.వి.రోహిత్, ఇఒ సుబ్బారావు సమక్షంలో స్వామి, అమ్మవార్లకు అర్చకులు పండితులు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఉలూకుల ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఉలూకుల ఉత్సవంలో పాల్గొన్న ఇఒ, చైర్మన్ తదితరులు

సత్యదేవుని వ్రతానికి విశేష ప్రాచుర్యం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవుని వ్రతానికి దేశ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం ఉంది. దీని వల్ల రోజు రోజూకూ వ్రతం ఆచరించే భక్తుల సంఖ్య పెరుగుతోంది. దేశ, రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు ఈ వ్రతం కోసం నిత్యం ఇక్కడికి వస్తున్నారు. అంతేకాక వివాహ శుభకార్యాలు నిర్వహించుకునే వధూవరులు, గృహ ప్రవేశాలు చేసేవారు ఇలా అనేక శుభకార్యాలు నిర్వహించుకునేవారు ఈ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీగా వస్తుంది. సంవత్సరంలో సైతం ఈ వ్రతం ఒక ఆచారంగా మారింది రాష్ట్ర వ్యాప్తంగా ఏ హిందూ దేవాలయంలోనూ ఈ వ్రత క్రతువు లేనంత. అందుకే సత్యదేవుని వ్రతానికి విశేష ప్రాచుర్యం ఏర్పడింది. రత్నగిరిపై ఏడాదికి ఆరు లక్షల వ్రతాలు జరుగుతున్నాయి. అందులో ప్రాముఖ్యత కలిగిన మాసాలు వైశాఖం, మాఘం, శ్రావణం, కార్తీక మాసాల్లో అధిక సంఖ్యలో భక్తులు వ్రతాలను నిర్వహించుకుంటారు. ఒక్క వ్రతాలు నిర్వహణ ద్వారానే స్వామి వారి ఖజానాకు ఏడాదికి రూ.30 కోట్ల వరకూ ఆదాయం లభిస్తుంది. ప్రస్తుతం ఈ విభాగం ద్వారా శాశ్వత, తాత్కాలిక పురోహితులు సుమారు 300 మంది ఈ వ్రతాలు నిర్వహిస్తున్నారని సంబంధిత విభాగం అధికారి వెలగా రమేష్ తెలిపారు.

వ్రతం ఆచరిస్తున్న భక్తులు